WWW.KALAMNIGHA.COM

కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 30 నవంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 241, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## బైక్‌ను తప్పించబోయి బస్సు బోల్తా

### తొమ్మిది మంది మృతి



మహారాష్ట్ర నవంబర్ 29 (నిఘా న్యూస్): మహారాష్ట్రలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ బైక్‌ను తప్పించబోయి బస్సు బోల్తా పడటంతో 9 మంది మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఘటన రాష్ట్రంలోని గోండియా ..మిగతా 2లో

## పెద్దపులి దాడిలో మహిళ మృతి

### 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మంత్రి సీతక్క



2



# స్మగ్లర్లకు స్వర్గధామం కాకినాడ పోర్ట్

### డిప్యూటీ సీఎంగా ఉన్న నా రాకనే అడ్డుకున్నారు

- స్మగ్లింగ్ వ్యవహారాల అంతు తేలుస్తాం
- అధికారులు అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదు
- కేంద్రానికి లేఖ రాస్తా: పవన్ కల్యాణ్ ఆగ్రహం
- పోర్టు నుంచి టన్నుల కొద్దీ రేషన్ బియ్యం అక్రమంగా రవాణా
- యాంకరేజ్ పోర్టులో పర్యటించిన పవన్ కల్యాణ్

అమరావతి నవంబర్ 29 (నిఘా న్యూస్): కాకినాడ యాంకరేజ్ పోర్టు అక్రమార్కులకు అడ్డాగా మారింది. కొన్ని ముఠాలు రేషన్ బియ్యం సహా పలు రకాల వస్తువులను ఓడలో విదేశాలకు తరలిస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ రెండు రోజుల క్రితం సముద్రంలో బియ్యంలోడ్ వెళ్తున్న ఓడను ఛేజ్ చేశారు. సినీఫక్కీలో సముద్రంలోనే ఓడను నిలిపివేసి తనిఖీలు చేశారు. 5 కంటైనర్లలో విదేశాలకు తరలిస్తోన్న 38వేల టన్నుల బియ్యాన్ని పట్టుకున్నారు. వీటిలో 640 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఓడను కస్టమ్స్ అధికారుల బోట్లకు కట్టేసి కాకినాడ పోర్టుకు తీసుకొచ్చి దర్యాప్తు చేస్తున్నారు. ఓడలో భారీ ఎత్తున రేషన్ బియ్యం పట్టుబడ్డ విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టును సందర్శించారు. మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి బోటులో సముద్రం లోపలికి వెళ్లారు. కలెక్టర్ షాన్ మోహన్ పట్టుకున్న రేషన్ బియ్యాన్ని పరిశీలించారు. యాంకరేజ్ పోర్టు నుంచి టన్నుల కొద్దీ రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అవుతుంటే ఏం చేస్తున్నారని అధికారులపై మండిపడ్డారు పవన్ కల్యాణ్. పోర్ట్ ఆఫీసర్ ధర్మ శాస్త్ర, డీఎస్పీ రఘు వీర్, సివిల్ సప్లై ప్రసాద్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకి సైతం పవన్ కల్యాణ్ చురకలు అంటించారు. పోర్టులో ..మిగతా 2లో

## పరస్పర విమర్శలతోనే...

# కాంగ్రెస్ పతనం

### ఐక్యతనే మన ఆయుధం

- ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి
- పార్టీ విజయమే తమ గెలుపుగా భావించాలి
- పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుంది
- మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఆశించినట్లుగా లేవు
- ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారుతుంది
- ఈవీఎంలపై పలు అనుమానాలు ఉన్నాయి.
- సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక నిర్ణయాలు
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



న్యూఢిల్లీ నవంబర్ 29(నిఘా న్యూస్): కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు అవసరమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉపయోగిస్తున్న ఈవీఎంలపై కూడా పలు అనుమానాలు ..మిగతా 2లో




## లగచర్లపై తోక ముడిచిన కాంగ్రెస్

### భూ సేకరణ నిలిపి వేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

హైదరాబాద్ నవంబర్ 29 (నిఘా న్యూస్): గిరిజన, దళిత పేద రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ చేసిన పోరాటంతో రేవంత్ రెడ్డి సర్కార్ దిగొచ్చింది. లగచర్ల భూసేకరణను నిలిపివేసింది. ఈ మేరకు శుక్రవారం నాడు ఒక ప్రకటన విడుదల చేసింది. లగచర్ల ఫార్మాపై అభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై రైతుల దాడి ఘటనను ముందుగా పసిగట్టలేక పోవడం నిఘా వైఫల్యమే నన్న విమర్శలు వెల్లువెత్తాయి. లగచర్ల ఘటన అనంతరం అరెస్టులు, పోలీసుల మోహరింపులతో పరిస్థితి ఇంకా ఉద్రిక్తం గానే ఉన్నది. అర్ధరాత్రి వేళ రేవంత్ సర్కార్ అండతో పోలీసులు చేసిన దమన కాండతో రాష్ట్రం అట్టుడికింది. దీంతో బాధితులకు బీఆర్ఎస్ అండగా నిలిచింది. వారిని జాతీయ మానవ హక్కుల కమిషన్ దగ్గర వరకూ తీసుకెళ్లింది. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్ఆర్సీ దీనిపై విచారణ కూడా చేపట్టింది. ఇలాంటి సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గడం గమనార్హం.

## జగన్‌కు సన్మానం ఎందుకు చేయాలి!

అబద్ధాల్లో జగన్‌కు ఆస్కార్ ఇవ్వాలి
పలు ప్రశ్నలు గుప్పించిన ఏపీసీసీ చీఫ్ షర్మిల



2

## గురుకులాల్లో కుట్రలు

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కేటీఆర్‌పై కొండా సురేఖ ఆరోపణలు



హైదరాబాద్ నవంబర్ 29 (నిఘా న్యూస్): బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. గతంలో ..మిగతా 2లో

## ములుగు జిల్లాలో మరో కొత్త మండలం

హైదరాబాద్ నవంబర్ 29 (నిఘా న్యూస్): : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాలోని మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ జీవో 125ను గురువారం సాయంత్రం విడుదల చేసింది. మల్లంపల్లి, ..మిగతా 2లో

## అత్యంత నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లలో తొలి ప్రాధాన్యం

### సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ నవంబర్ 29 (నిఘా న్యూస్): ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు ఫస్ట్ ప్రియారిటీ ఇవ్వాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమి లేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యత క్రమాన్ని ఎంచుకోవాలని పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విధివిధానాలు, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యత ఇస్తుండటంతో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్న సీఎం రేవంత్.. ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయాలని పేర్కొన్నారు. అందుకోసం అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని.. ముఖ్యంగా ఇందిరమ్మ యాప్‌లో ..మిగతా 2లో

## రాష్ట్ర వ్యాప్తంగా దీక్షా దివస్ విజయవంతం

### సిద్దిపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన హరీశ్‌రావు




హైదరాబాద్ నవంబర్ 29 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుతున్నాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. సిద్ధిపేటలో మాజీ మంత్రి హరీష్‌రావు తెలంగాణ తల్లి విగ్రహానికి ..మిగతా 2లో



## పార్లమెంట్‌లో కొనసాగుతున్న వాయిదాల పర్వం

### సోమవారానికి సమావేశాలు వాయిదా

న్యూఢిల్లీ నవంబర్ 29 (నిఘా న్యూస్):భారత పారిశ్రామికవేత్త అదానీ అవినీతి అంశం, యూపీలోని సంభల్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదిపేస్తున్నాయి. ఈ అంశాలపై విపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. సభలో చర్చకు పట్టుబడుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. దీంతో పార్లమెంట్ ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గత మూడు రోజులుగా ఎగువ, దిగువ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. నాలుగోరోజైన శుక్రవారం ఇదే పరిస్థితి నెలకొంది. లోక్‌సభ మధ్యాహ్నం 12 వరకూ వాయిదా పడగా రాజ్యసభ ఏకంగా సోమవారానికి వాయిదా పడిరది. ఉదయం 11 గంటలకు ఉభయసభలు ప్రారంభమయ్యాయి. సమావేశాలు మొదలవ్వగానే ఎగువ సభలో ప్రతిపక్ష ఎంపీల నిరంతర నినాదాలతో సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడిరది. దీంతో చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ సభ్యుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సభను డిసెంబర్ 2వ తేదీ ..మిగతా 2లో

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా జీవన్‌రెడ్డికి ఛాన్స్



### మండలి ఎన్నికలకు రంగం సిద్ధం

ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక మొదలు

హైదరాబాద్, నవంబర్ 29 (నిఘా న్యూస్): తెలంగాణలో మండలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక షురూ అయ్యింది. కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్ ఇవ్వాలని ..మిగతా 2లో

# పరస్పర విమర్శలతోనే కాంగ్రెస్ పతనం

మొదటి పేజీ తరువాయి...

ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం దిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని దెబ్బ తగలడంపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోంది. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని, ఈ విషయంలో కఠిన క్రమశిక్షణ అవసరమని ఖర్గే అభిప్రాయపడ్డారు. కలిసికట్టుగా పోరాడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలం అని ప్రశ్నించారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే, ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని పార్టీ నేతలకు హితబోధ చేశారు. పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం. ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి. ఇదే మన ఆయుధం. పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. ఇండియా



కూటమి పార్టీలు నాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. కానీ మన పార్టీ పనితీరు ఆశించిన విధంగా లేదు. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుందని ఖర్గే తేల్చి చెప్పారు. సమయానుకూలంగా వ్యూహరచన చేసి పార్టీని బలోపేతం చేసేందుకు నేతలంతా మరింతగా కష్టపడాలి. అసెంబ్లీ ఎన్నికలకు ఖచ్చితంగా ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలి. ఓటర్ల జాబితాలను పరిశీలించాలి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షికంగా జరిగేలా ఎలక్షన్ కమిషన్ వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి సాధించిన ఫలితాలు, ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోని ఫలితాలు చూసి రాజకీయ విశ్లేషకులు కన్ఫ్యూజన్‌లో పడ్డారు" అని ఖర్గే అన్నారు. 'కాంగ్రెస్ ఖచ్చితంగా ఎన్నికల వ్యూహాన్ని మెరుగు పరుచుకోవాలి. క్యాంపెయిన్‌ను మెరుగుపరిచేందుకు, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడానికి మెరుగైన మార్గాలను అభివృద్ధి చేసుకోవాలి. దేశంలో ప్రజల ఎజెండాను అమలు చేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా ముఖ్యం. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఇది పెద్ద కుదుపే అని చెప్పవచ్చు. కనుక పార్టీ బలోపేతానికి కఠినమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ ఫలితాలతో నిరాశ చెందడం కాకుండా, పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి ఏఐసీసీ వరకు మార్పులు తీసుకురావాలని ఖర్గే సూచించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా
# దీక్షా దివస్ విజయవంతం




మొదటి పేజీ తరువాయి...

పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లిలో అమరులవీరుల స్థూపం దగ్గర అంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే అనిల్ యాదవ్, జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. వరంగల్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా జరుగుతోంది. నారాయణపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. నల్లగొండ జిల్లా క్లాక్ టవర్ సెంటర్‌లో జిల్లా ఇన్‌చార్జి మన్నెం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లాలో మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితరులు దీక్షా దివస్‌లో పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, ఇతర నేతలు దీక్షా దివస్ నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరుగుతోంది. మెదక్‌లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో దీక్షా దివస్ వేడుకలు జరుగుతున్నాయి. జనగామ జిల్లాలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు.




## చర్లపల్లి టెర్మినల్
# ప్రారంభోత్సవం వాయిదా

సికింద్రాబాద్, నవంబర్ 29 (నిఘా న్యూస్): దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని చర్లపల్లిలో నిర్మించిన రైల్వే టెర్మినల్‌ని డిసెంబర్ 7న ప్రారంభించనున్నారు. నవంబరు 30న ఈ రైల్వే టెర్మినల్‌ని రైల్వే మంత్రి అశ్విణి వైష్ణవ్ చేతుల మీదుగా ప్రారంభించాల్సి ఉండగా, ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో ప్రారంభోత్సవాన్ని వాయిదా వేసినట్లు తెలిసింది. ఇప్పటికే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ టెర్మినల్స్ ఉండగా ప్రస్తుతం అందుబాటులోకి రానున్న చర్లపల్లి టెర్మినల్ నాలుగోది కానుంది.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా
# జీవన్‌రెడ్డికి ఛాన్స్

మొదటి పేజీ తరువాయి...

తీర్మానం చేసింది టీపీసీసీ. వచ్చే ఏడాది శాసనమండలిలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో ఒకటి గ్రాడ్యుయేట్ కాగా, మరో రెండు టీచర్ల స్థానాలు ఉన్నాయి. గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరును ఖరారు చేయాలని కాంగ్రెస్ ముఖ్యనేతలు పార్టీ హైకమాండ్‌ను కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేసింది. గురువారం గాంధీ భవన్‌లో జరిగిన సమావేశానికి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సహా సీనియర్ నాయకులు హాజరయ్యారు. పీసీసీ అధ్యక్షుడు ముఖేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పలువురు మంత్రులు హాజరయ్యారు.జీవన్ రెడ్డి పోటీకి రెడీగా ఉంటే ఆయన పేరు హైకమాండ్ కు పంపిస్తామన్నారు అధ్యక్షుడు ముఖేష్ కుమార్. ఒకవేళ ఆయన పోటీకి ఆసక్తి చూపకుంటే మరో అభ్యర్థి ఎంపిక కోసం ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. అప్పుడు సీనియర్ మంత్రులతో కలిసి ఓ కమిటీ వేస్తామన్నారు. ఈలోగా సాధ్యమైనంత ఎక్కువమంది పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించేలా ఆ జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. జీవన్‌రెడ్డి 2018లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. వచ్చే ఏడాది మార్చితో ఆయన పదవీకాలం ముగియనుంది. ఎమ్మెల్సీ ఎన్నికలను అధికార పార్టీకి ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం 42 అసెంబ్లీ సెగ్మెంట్‌లను కలిగి ఉంది. పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించిన టీపీసీసీ.

# ములుగు జిల్లాలో మరో కొత్త మండలం

మొదటి పేజీ తరువాయి...




రాంచంద్రాపూర్ రెవెన్యూ గ్రామాలతో పాటు వాటి పరిధిలోని గ్రామ పంచాయతీలను కలిపి ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. దీంతో ఎన్నో ఏళ్లుగా మల్లంపల్లి ప్రజలు చేస్తున్న పోరాటానికి తెరపడినట్లైంది. రాష్ట్ర ప్రభుత్వం 2016 లో జిల్లాల పునర్విభజన చేపట్టి.. ఉమ్మడి వరంగల్ ను ఐదు జిల్లాలుగా విభజించింది. దీంతో ములుగు ను కూడా జిల్లా కేంద్రంగా చేయడంతో పాటు మల్లంపల్లిని ప్రత్యేక మండల కేంద్రంగా ప్రకటించాలని అప్పట్లో పోరాటాలు జరిగాయి. దీంతో 2019 ఫిబ్రవరి నెలలో ములుగును జిల్లాగా ప్రకటిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ మల్లంపల్లి ప్రత్యేక మండల డిమాండ్ మాత్రం అలాగే పెండిరగ్ లో పడిపోయింది. ఈ క్రమంలో 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. కానీ వివిధ కారణాల వల్ల ఆ ప్రక్రియ తెరమరుగైంది. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మల్లంపల్లి మండల ఏర్పాటు పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వం మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ 125జీవో విడుదల చేశారు. ములుగును జిల్లాగా ప్రకటించిన సమయంలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట మండలాలతో పాటు నూతనంగా ఏర్పాటైన కన్నాయిగూడెం, ఖమ్మం జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాలను కలుపుతూ మొత్తం 9 మండలాలతో ములుగు జిల్లాను ఏర్పాటు చేశారు. గురువారం ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వులతో మల్లంపల్లి జిల్లాలో పదో మండలంగా అవతరించింది. కాగా నూతనంగా ఏర్పాటైన మల్లంపల్లి మండల పరిధిలో మల్లంపల్లి, ఎండీ గౌడ్ పల్లి, పందికుంట, రాంచంద్రాపురం, కొడిశలకుంట, శివతండా, ముద్దునూరు తండా, దేవ నగర్, గుర్తూరు తండా, శ్రీనగర్ గ్రామపంచాయతీలు కొనసాగనున్నాయి. ప్రత్యేక మండలం ఏర్పాటు కోసం ఇక్కడి ప్రజలు కొన్నేళ్లుగా ఎదురు చూస్తుండగా.. ప్రభుత్వం ఇచ్చిన జీవో తో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. వాస్తవానికి మల్లంపల్లిని ములుగు మాజీ జడ్పీ ఛైర్మన్, బీఆర్ఎస్ నేత, దివంగత కుసుమ జగదీష్ పేరున ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. కానీ ప్రభుత్వం మల్లంపల్లి పేరుతోనే జీవో విడుదల చేయగా.. కొందరు బీఆర్ఎస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే స్థానికులు మాత్రం మల్లంపల్లిని ప్రత్యేక మండలం చేయాలనే డిమాండ్ తో చేసిన పాదయాత్రలు, ధర్నాలు, నిరసనలకు ఎట్టకేలకు మోక్షం కలిగిందంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇచ్చిన హామీని నెరవేర్చిన రాష్ట్ర మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.



## బైక్‌ను తప్పించబోయి బస్సు బోల్తా

మొదటి పేజీ తరువాయి...

జిల్లాలో చోటు చేసుకుంది. భండారి నుంచి గోండియా వెళుతున్న బస్సుకు హైవే వద్ద ఎదురుగా బైక్ చ్చింది.ఈ బైక్‌ను తప్పించే క్రమంలో డ్రైవర్ బస్సును మరోవైపుకు తిప్పాడు. దీంతో బస్సు బోల్తా పడిరదని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. బోస్సు బోల్తా పడిన తర్వాత డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. పోలీసులు డ్రైవర్ కోసం గాలిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంపై బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం దురదృష్టకరమన్నారు. మృతులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు అవసరమైన వైద్య సాయం అందించాలని అన్నారు. ప్రమాదం విషయం తెలియగానే అధికారులు, వైద్యులు సంఘటన స్థలానికి వెళ్లారు.

## స్మగ్లర్లకు స్వర్గధామం
# కాకినాడ పోర్ట్

మొదటి పేజీ తరువాయి...

అక్రమాలు జరుగుతుంటే మౌనంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారుల తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. పట్టుబడ్డ బియ్యాన్ని పరిశీలించేందుకు వెళ్లిన తనకు అధికారులు సరిగా సహకరించలేదన్నారు పవన్ కల్యాణ్. బియ్యం అక్రమ రవాణా ముఠా వేళ్లూనుకు పోయినట్టు కనిపిస్తుందన్నారు. కాకినాడ తీరంలో భద్రత పేలవంగా ఉందన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భద్రతపై కేంద్రానికి లేఖ రాస్తానన్నారు. అధికారుల పేర్లను సేకరించాలని అధికారులను ఆదేశించారు.. కాకినాడ పోర్టు స్మగ్లింగ్‌కు అడ్డాగా మారిందని స్మగ్లింగ్ అనేది కేవలం బియ్యంతో ఆగదంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వంద కిలోల ఆర్డీఎస్ తీసుకొస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. తాను కాకినాడకు వస్తానంటే రావొద్దని కొందరు మెసేజ్‌లు చేశారని. మంత్రి చెప్పినా చర్యలు చేపట్టడంలేదంటూ అధికారులపై మండిపడ్డారు. డిప్యూటీ సీఎంగా ఉన్న తనకే అధికారులు సహకరించడం లేదన్నారు. ఏపీ గంజాయికి అడ్డాగా మారిందంటూ ఫైర్ అయ్యారు. రూపాయి పెట్టుబడి లేకుండా రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లి ఆఫ్రికా దేశాల్లో కిలో 70కి అమ్ముతున్నారని పవన్ మండిపడ్డారు. అక్రమ బియ్యాన్ని తరలిస్తోన్న వారిపై చర్యలు తప్పవన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ వల్లే కాకినాడ పోర్టుకు చెడ్డపేరు వచ్చిందని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆరోపించారు.

## పెద్దపులి దాడిలో
# మహిళ మృతి

**10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మంత్రి సీతక్క**

ఆసిఫాబాద్ నవంబర్ 29 (నిఘా న్యూస్): కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పులి దాడిలో మహిళ మృతిచెందింది. శుక్రవారం కాగజ్‌నగర్ మండలం నజ్రుల్ నగర్‌లో వ్యవసాయ పనులకు వెళ్తుండగా మహిళపై పులి దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడిరది. తోటి కూలీలు కేకలు వేయడంతో అది పారిపోయింది. వెంటనే ఆమెను దవాఖానకు తరలించారు. అయితే ఆమె అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలిని గన్నారం వాసి మోర్లె లక్ష్మిగా (21) గుర్తించారు. మృతదేహంతో కాగజ్‌నగర్ అటవీ కార్యాలయం ముందు ఆమె బంధువులు ధర్నాకు దిగారు. తమకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలో గత కొన్ని రోజులుగా పెద్దపులి కలలం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. గురువారం ఉదయం వాంకిడి మండలంలోని సోనాపూర్ అటవీ ప్రాంతంలో పశువుల మందపై దాడిచేసింది. తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు వెల్లడిరచారు. గత ఆదివారం మండలంలోని దాబా, బండకాస గ్రామంలో కోర్ దోబ్రాలొద్ది ప్రాంతంలో ఆవుల మందపై పులిదాడి చేసింది. ఈ దాడిలో ఒకఆవు మృతిచెందగా మరో రెండుఆవులకు తీవ్ర గాయాలు అయ్యాయి. బండకాస గ్రామానికి చెందిన పశువుల కాపరి సోయం బాబురావు ఆదివారం మధ్యాహ్నం గ్రామ సమీపంలో పశువులను మేతకు తీసుకువెళ్లాడు. మధ్యాహ్నం పులి పశువుల మందపై దాడిచేసింది. పశువుల కాపరి పులిని చూసి భయందోళనకు గురై గ్రామస్థులకు సమాచారం అందించారు. గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు సమా చారం అందించారు. అనంతరం వారు వచ్చి ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. పులి పశువుల మంద్కెప దాడి చేయడంతో సమీపప్రాంతాల గిరిజన రైతులు భయాందోళకు గురవుతున్నారు.

## జగన్‌కు సన్మానం
# ఎందుకు చేయాలి!

అమరావతి నవంబర్ 29 (నిఘా న్యూస్): అబద్ధాలను అందంగా అల్లటంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన షర్మిల జగన్ వ్యాఖ్యలపై పలు ప్రశ్నలు సంధించారు. శాలువలు, సన్మానాలు, అవార్డులు కోరుకొనే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2021, మే నెలలో సెకీ వేసిన వేలంలో యూనిట్ ధర గరిష్టంగా రూ.2.14 పైసలు ఉంటే, తమరు రూ.2.49 పైసలకు కొన్నందుకు శాలువలు కప్పాలా అంటూ వ్యాఖ్యలు చేశారు. అదానీ వద్ద గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ 1.99 పైసలకే కొంటే అదే కంపెనీ నుంచి 50పైసలు ఎక్కువ పెట్టి, రూ.2.49 పైసలకు కొన్నందుకు మీకు సన్మానాలు చేయాలా . అదానీతో ఒప్పందానికి దేశంలో ఏ రాష్ట్రం ముందుకు రాకుంటే ఆగమేఘాల మీద ఒప్పందానికి మీరు ముందుకు వచ్చినందుకు మీకు అవార్డులు ఇవ్వాలా. ట్రాన్స్మిషన్ ఛార్జీల భారం అక్కడ ఇక్కడ లేకుంటే గుజరాత్‌కి ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదు. రూ.2.49 రేటుకు మీరెందుకు ఒప్పుకున్నారు ట్రాన్స్మిషన్ ఛార్జీలు గరిష్ఠంగా యూనిట్ రూ.1.70 పైసలు పడతాయని మీ హయాంలోనే ఇంధన శాఖ చెప్తుంటే ఎటువంటి ఛార్జీలు లేవని చెప్పే మీ మాటలు శుద్ధ అబద్ధం కాదా ఒక ముఖ్యమంత్రిని ఒక వ్యాపారవేత్త అధికారికంగా కలిస్తే గోప్యత పాటించడం దేశంలో ఎక్కడ్కెనా ఉందా, దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి అంటూ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.



## బిజెపి ఓబీసీ మోర్చా నేతల అరెస్ట్

**రాష్ట్రంలోని విద్యార్థుల సమస్యలపై నిరసన**

హైదరాబాద్ నవంబర్ 29 (నిఘా న్యూస్): రాష్ట్రంలోని అనేక జిల్లాలలో ఎస్సీ ఎస్టీ, బీసీ గురుకులాల్లో విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా భారతీయ జనతా పార్టీ ఎస్సీ, ఎస్టీ, ఓబిసి మోర్చాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంచన బాగ్ పోలీస్ స్టేషన్ కు రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్. ఎస్సీ మోర్చారాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డిని సమత, భాగ్యలక్ష్మి సరోజ శంకర్ రవి శ్రీకాంత్ తదితరులు అరెస్టు చేసి పంపారు. గత ప్రభుత్వం చేసిన తప్పే మీరు చేస్తున్నారన్న రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ రాజేశ్వరి ఎద్దేవా చేశారు.

# గురుకులాల్లో కుట్రలు

మొదటి పేజీ తరువాయి...

ఆయన గురుకులాల కార్యదర్శిగా పని చేశారని గుర్తు చేశారు. తన అనుచరులనే సిబ్బందిగా నియమించుకున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో గురుకులాల కుట్రల వెనుక ఆయన హస్తం ఉందన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. హాస్టళ్లలోని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక హాస్టల్లో ఓ విద్యార్థిని చనిపోయిందన్నారు. బాధిత విద్యార్థినికి ప్రత్యేక వైద్య సదుపాయం అందించామన్నారు. దురదృష్టవశాత్తూ చనిపోయిందన్నారు. ఆమె మృతిపై రాజకీయం చేయవద్దని కోరారు. బీఆర్ఎస్ హయాంలో హాస్టళ్లలో భోజనంలో పురుగులు వచ్చేవన్నారు. సంక్షేమ హాస్టళ్లలో సదుపాయాలు కొరవడినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. విద్యార్థిని మృతిని రాజకీయం చేయవద్దని కోరారు. కేటీఆర్ ఏదో తప్పు చేసినట్లున్నాడని, అందుకే జైలుకు పోతానని పదేపదే అంటున్నాడని మంత్రి అన్నారు. గిరిజనుల కోసం జైలుకు పోతానంటున్నాడు.మూసీ నది కోసం జైలుకు పోతానని అంటున్నాడు. కానీ తాను చేసిన తప్పులకు జైలుకు పోతానని కేటీఆర్‌కు తెలుసు. అందుకే ప్రజల కోసం జైలుకు పోతానని అంటున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో తాను కూడా ఎమ్మెల్యేగా ఉన్నానని, కానీ కేసీఆర్ లేదా కేటీఆర్ ఎప్పుడ్కెనా ఎమ్మెల్యేలను కలిసి సమస్యలు విన్నారా అని ప్రశ్నించారు. కనీసం వారు మంత్రులకు కూడా దొరకలేదని విమర్శించారు. కానీ ఈరోజు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఐదేళ్లు పాలించాలని అధికారం ఇస్తే ప్రభుత్వాన్ని దింపుతానని సైకోరావు అనడం విడ్డూరమని కేటీఆర్‌ను ఉద్దేశించి అన్నారు.



## పార్లమెంట్‌లో కొనసాగుతున్న
# వాయిదాల పర్వం

మొదటి పేజీ తరువాయి...

(సోమవారానికి)కి వాయిదా వేశారు. సోమవారం 11 గంటలకు తిరిగి సమావేశం కానున్నట్లు ప్రకటించారు. అటు లోక్‌సభలోనూ ఇదే పరిస్థితి. అదానీ వ్యవహారంపై చర్చకు విపక్షాల పట్టుతో గందరగోళం తలెత్తింది. దీంతో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 12 వరకు వాయిదా వేశారు.

## అత్యంత నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లలో
# తొలి ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి...

ఎలాంటి లోపాలు, లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. లబ్ధిదారులు ఎవరైనా ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకోవాలని ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని లబ్ధిదారులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఈ పథకం సమర్థవంతంగా కొనసాగించడానికి గృహ నిర్మాణ శాఖలో అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు.

# పొలం బాటలో ఎమ్మెల్యే నల్లమిల్లి

- ప్రతిపక్షంలో ఉండగా రైతులు సమస్యల గురించి పోరాడేమో అధికారంలోకి రాగానే ఆ సమస్యలు పరిష్కరించాం



పెదపూడి, నవంబర్ 29 (నిఘా న్యూస్): కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం లోని పలు గ్రామాల రైతులను శుక్రవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వారి వారి పంట పొలాలకు వెళ్లి పరిశీలించి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు సంతృప్తికరంగా ధాన్యం అమ్ముకోగలుగు తున్నారని గత ఐదేళ్ళు సిఎంఆర్ కి ధాన్యం అమ్మిన రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చిందని మద్దతు ధర లభించక పోవడం ఒక సమస్య అయితే ధాన్యం అమ్మిన తర్వాత రైతులకు సొమ్ములు ఎప్పటికి వస్తాయో తెలియని పరిస్థితి ఉండేదని కానీనేడు సిఎంఆర్ కి అమ్మిన 24 గంటల లోపులోనే రైతుల అకౌంట్లలోకి నేరుగా డబ్బులు పడుతున్నాయని రైతులే చెప్పడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉండగా ఏదైతే రైతులు ఎదుర్కొంటున్న సమస్యని తెలుగుదేశం పార్టీ లేవనెత్తిందో ఆసమస్యని నేడు అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరించడం జరిగిందన్నారు. ముఖ్యంగా కాలువల్లో తూడు పేరుకుపోయి సాగునీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ సమస్యని పరిష్కరించడం జరిగిందని వాతావరణం సహకరించి సకాలంలో ధాన్యాన్ని రైతులు తెచ్చుకోవడం మరోప్రక్క రైతులను రైస్ మిల్లర్లను కో ఆర్డినేట్ చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో రైతులు నేడు చాలా సంతృప్తిగా ఉన్నారని కాకినాడ జిల్లాకి చెందిన పెదపూడి మండల రైతులు రేపు రబీ పంటను తూర్పుగోదావరి జిల్లాలో అమ్ముకునే వెసులు బాటు కల్పించమని కోరారని ఇప్పటికే మంత్రి నాదెండ్ల మనోహర్ తో సదరు విషయంపై చర్చించడం జరిగిందన్నారు. తప్పనిసరిగా రైతులు కోరిన వెసులుబాటు కల్పించడం కోసం మేం కృషి చేస్తానని గోనె సంచుల విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులను తొలగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెదపూడి మండల ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కమిషనర్ ను కలిసిన పరమేశ్వర్ రెడ్డి

### రూ.101 కోట్లతో చేపట్టనున్న ఎస్.ఎన్.డి.పి.పనుల ప్రారంభోత్సవంపై చర్చ



ఉప్పల్, నవంబర్ 29 (నిఘా న్యూస్): జిహెచ్ఎంసి కమిషనర్ గా ఇటీవల పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టిన ఇలంబర్తిని ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో నాలాల అభివృద్ధి కోసం ఎస్ ఎన్ డీ పీ కింద ఉప్పల్ లో వాన నీటి డ్రైన్ నిర్మాణాలు చర్లపల్లి డివిజన్ లో ఈసీ నగర్ నుండి రాంపల్లి చెరువు వరకు 37.07కోట్లు, నాచారం పెద్ద చెరువు నుండి ఉప్పల్ నల్ల చెరువు వరకు 22.38కోట్లు, రామంతపూర్ నుండి ఓయూ వరకు 12.61కోట్లు, కాప్రాలో వీఐపీ గోడౌన్ నుండి సాకేత్ ఏకలవ్య నగర్ వరకు 29.46కోట్లు ఇటీవల మంజూరైన రూ.101 కోట్ల పనుల ప్రారంభోత్సవం గురించి చర్చించారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభం చేయించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని వివరించారు.దీంతో పాటు నియోజక వర్గానికి సంబంధించిన ఇతర పలు అభివృద్ధి పనులు, వాటికి కావాల్సిన నిధుల కేటాయింపు, తదితర అంశాలపై కమిషనర్ తో చర్చించారు. పరమేశ్వర్ రెడ్డితో పాటు లింగోజిగూడ కార్పొరేటర్ దర్పెల్లి రాజశేఖరరెడ్డి ఉన్నారు.

# సమస్యల వలయంలో పాఠశాలలు

- విద్యార్థులకు శాపంగా మారిన అధికారుల నిర్లక్ష్యం
- డిబీఎఫ్, నేతలు చుంచు రాజేందర్,మాదాసి సురేష్



హన్మకొండ, నవంబర్ 29 (నిఘా న్యూస్): ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లు సమస్యల వలయంలో చిక్కుకున్నాయని, కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్, సురేష్ మండిపడ్డారు.శుక్రవారం హనుమకొండ లష్కర్ బజార్ లోని ప్రాథమిక ఉన్నత పాఠశాల, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్, జడ్ పి ఎస్ ఎస్ హైస్కూల్ తో పాటు అంబేద్కర్ జంక్షన్ దగ్గరలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) ఆధ్వర్యంలో పర్యవేక్షించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలలో టాయిలెట్స్, బాత్రూమ్స్ అపరిశుభ్రంగా ఉండి దుర్వాసన వస్తుందని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టాయిలెట్స్ స్కానపు గదులు లేవని, మధ్యాహ్న భోజనంలో నాణ్యత కొరవడిందని, గదుల పైకప్పులు పెచ్చులూడుతున్నాయని, మెనూ ప్రకారం భోజనం,స్నాక్స్ అందించడం లేదని విద్యార్థులు నాయకుల దృష్టికి తీసుకొచ్చారు.అనంతరం చుంచు రాజేందర్, మాదాసి సురేష్ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లో కనీస వసతులు,మౌలిక సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అధికారుల నిర్లక్ష్యం పేద విద్యార్థులకు శాపంగా మారిందని అన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో,ఉపాధ్యాయులతో భారత రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేయించారు. శనివారం విద్యా కమిషన్ హనుమకొండలో పర్యటిస్తున్న సందర్భంగా సమస్యలపై వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, డిఎస్పి జిల్లా అధ్యక్షులు కేడల ప్రసాద్,డిబిఎఫ్ నాయకులు రాజు, మల్లేషం, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ అమలుపై ప్రభుత్వం మౌనం వీడాలి



అడ్డగుడూర్, నవంబరు 29 (నిఘా న్యూస్): అడ్డగూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పిఎస్ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం.ఎస్.పి.ఉమ్మడి నల్గొండ జిల్లా కో–ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ ఎమ్మార్పిఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా కో–ఆర్డినేటర్ బోడ సునిల్ మాదిగ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను దేశంలోనే మొట్ట మొదటిగా తెలంగాణలో అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్ రెడ్డి వర్గీకరణ ఆలస్యం ఎందుకు చేస్తున్నాడో మాదిగ జాతికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఎస్సీ వర్గీకరణ త్వరగా అమలు చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎమ్మార్పిఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ యుద్ధానికి సిద్ధం కావాలి అని పిలుపునిస్తూ ఎమ్మార్పిఎస్ నూతన మండల కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. ఎమ్మార్పిఎస్ అడ్డగూడూరు మండల కమిటి అధ్యక్షులుగా సూరారం రాజు మాదిగ అధికార ప్రతినిధిగా పనుమటి సతీష్ మాదిగ ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్ మాదిగ ఉపాధ్యక్షులుగా జానీ మాదిగ కార్యదర్శి జిల్లా రాకేష్ మాదిగ లతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ, సీనియర్ నాయకులు బోడ యాదగిరి మాదిగ, గుడెపుబాలకృష్ణ మాదిగ, దర్శనలా సతీష్ మాదిగ బాలెంల మహేందర్, మాదిగ నీర్మాల వెంకటేశ్వర్లు మందుల వెంకటేష్, గూడెపు హరికృష్ణ, ముక్కెర్ల సైదులు, సూరారం నవీన్, జీవన్ బుర్రు సునీల్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్ఠు వ్యాధి గ్రస్తులను గుర్తించండి

### మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు



రాజోలి, నవంబర్ 29 (నిఘా న్యూస్): డిసెంబర్ రెండు నుండి 15 వ తేది వరకు జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమం జరుగుతుందని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు తెలిపారు. రాజోలి మండలంలోని అన్నీ గ్రామాల్లో లెప్రసి కేస్ డిటెక్షన్ కాంపెయిన్ (ఎల్ సి డి సి)సర్వేను నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇంటింటికి తిరిగి కుష్ఠు వ్యాధి గ్రస్తులను గుర్తించాలని ఆయన అన్నారు.కుష్ఠు వ్యాధి మైక్రో బాక్టీరియా అనే సూక్ష్మ క్రిమి ద్వారా సంక్రమించే సాధారణ వ్యాధి అని ఆయన అన్నారు.స్పర్శ లేని ఎర్రని రాగి రంగు, గోధుమ రంగు ఉన్న మచ్చలను గుర్తించాలన్నారు. కాళ్ళు, చేతుల్లో మొద్దు బారినట్లు గా,చమట రాకుండా ఉన్న మచ్చలను కుష్ఠు వ్యాధిగా అనుమానించి ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలని ఆయన అన్నారు. కుష్ఠు వ్యాధి గ్రస్థుల గుర్తింపు ఉద్యమం లో భాగంగా ఏ ఎన్ ఎమ్, ఆశాలు, వైద్య ఆరోగ్య సిబ్బంది అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజోలి ప్రాథమిక ఆరోగ్య టిబి నోడల్ అధికారి జయప్రకాశ్, లెప్రసి నోడల్ పర్సన్ రంజిత్ కుమార్, హెల్త్ సూపర్ వైజర్ హెలెన్,ఏ ఎన్ ఎమ్, ఆశాలు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పహాడీషరీఫ్, నవంబర్ 29 (నిఘా న్యూస్): దీక్షా దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని న్యూ బాబా నగర్ పార్టీ కార్యాలయం వద్ద మాజీ సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్య క్రమంలో మున్సిపాలిటీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామెద్, ఆరిఫ్ అలీ, అజీం ఖాన్, ఫైసల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కొండ బాబును సన్మానించిన కోనసీమ ఆర్య వైశ్యులు



జగ్గంపేట, నవంబర్ 29 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికయిన కొత్త కొండబాబుని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఆర్యవైశ్య ప్రముఖులు ప్రతిరోజు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరిస్తున్నారు. శుక్రవారం జగ్గంపేట సుభాష్ వీధిలోగల కొత్త కొండబాబు స్వగృహంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం ఆర్యవైశ్య అధ్యక్షులు ఉమ్మడి తూర్పు గోదావరీ ఆర్యవైశ్య సంఘం వాణిజ్య విభాగం చైర్మన్ లక్కింశెట్టి బాబులు, ఉమ్మడి తూర్పు గోదావరీ ఆర్యవైశ్య సంఘం అడిషనల్ సెక్రటరీ కాసు శ్రీనివాస్, ఉమ్మడి తూర్పు గోదావరీ ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ సూరిబాబు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

## ఉప్పల్ లో 97 శాతం కుల గణన సర్వే పూర్తి



ఉప్పల్, నవంబర్ 29 (నిఘా న్యూస్): ఉప్పల్ సర్కిల్ పరిధిలో 97 శాతం కుల గణన సర్వే పూర్తయింది. చిల్కానగర్ డివిజన్ పరిధిలో 13,445, హబ్సిగూడ 13,279, రామంతాపూర్ 17,301, ఉప్పల్ 15,624 ఇళ్లపై సర్వే పూర్తి చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. నవంబర్ 30 నాటికి సర్వే 100 శాతం పూర్తి చేయాలని లక్ష్యంతో అధికారులు ఉన్నారు. ఈ మేరకు ఎన్యుమరేటర్లు సర్వే చేపడుతున్నారు. కుల గణన ఉప్పల్ సర్కిల్ పరిధిలో 100 శాతం పూర్తి చేసేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నారు.

## శ్రీఉమా మహేశ్వర.. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వన సమారాధన




పెదపూడి, నవంబర్ 29 (నిఘా న్యూస్): కాకినాడ జిల్లా అనపర్తి నియోజక వర్గం పెదపూడి మండలం పెద్దద గ్రామంలో కొలువైయున్న శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయ కమిటీ వారు శుక్రవారం ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ పురుషోత్తమ శర్మ ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు గావించి తదుపరి ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన వన సమారాధన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్తీక మాసం వన సమారాధన అంటే కులాలకతీతంగా అందరూ ఒకటిగా ఏర్పడి జరుపుకునే మహోన్నత కార్యక్రమమని ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా ఒకరికొకరు సాయపడుతూ ప్రగతికి సహకరించాలని ఉద్దేశంతో పూర్వికులు ఈ ఆచారాన్ని మొదలు పెట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెదపూడి మండల ఎన్డిఏ నాయకులు, పెద్దాడ గ్రామ ఎన్డిఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహా దివ్య లింగార్చనలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



పెదపూడి, నవంబర్ 29 (నిఘా న్యూస్): కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి గ్రామంలో హనుమాన్ దళ్ వారిచే కార్తీక మాసం సందర్భంగా నెల రోజులుగా మహా దివ్య లింగార్చన కార్యక్రమం జరుగుతున్న విషయం విధితమే. అయితే శుక్రవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహా దివ్య లింగార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేని హనుమాన్ దళ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. తదుపరి నెల రోజుల నుండి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భక్తులకు ఏ విధమైన అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేసిన హనుమాన్ దళ్ సభ్యులను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెదపూడి మండలం ఎన్డిఏ నాయకులు, పెదపూడి గ్రామ ఎన్డిఏ నాయకులు, కార్యకర్తలు హనుమాన్ దళ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి



నారాయణపేట, నవంబర్ 29 (నిఘా న్యూస్): నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలోని పులిమామిడి గ్రామంలో, కొత్త లప్ప రైతు పొలంలో, కడె ఎద్దు విద్యుత్ షాక్ తో మృతి సుమారు ఎద్దు 55 వేల రూపాయలు ఉంటుందని రైతులు తెలిపారు. మృతి చెందిన చోట గ్రామ పంచాయతీ కార్యదర్శి పంచనామా చేశారు. మృతి చెందిన ఎద్దును పశు వైద్యుడు రాఘవరెడ్డి పంచనామాలో పాల్గొన్నారు. కొత్తలోప రైతును ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

## కిరాణం షాపులో గుట్కా స్వాధీనం



నారాయణపేట, నవంబర్ 29 (నిఘా న్యూస్): నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీకాంత్ చెందిన కిరాణా షాప్లో 13,800 రూపాయల విలువ గల ప్రభుత్వ నిషేధిత అంబర్, జర్ద గుట్కా ప్యాకెట్లను టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గుట్కా ప్యాకెట్లను పట్టుకుని పోలీస్ స్టేషన్కు తరలించి శ్రీకాంత్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను నిల్వ ఉంచిన, అమ్మిన, రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## దీక్షా దివస్ కు తరలిన తూప్రాన్ నేతలు



తూప్రాన్, నవంబర్ 29 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్, మండలంలోని బిఆర్ఎస్ నాయకులు జిల్లా కేంద్రమైన మెదక్ లో జరిగే దీక్ష దివాస్ కార్యక్రమానికి భారీ మొత్తంలో తూప్రాన్ నుండి బయలుదేరి వెళ్ళినారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఒక మరపురాని రోజుగా కీర్తికరించారు. ఎంతోమంది తెలంగాణ విద్యార్థుల ఆత్మ బలిదానం, 2001లో కేసిఆర్ ఉద్యమ స్పూర్తి, సుదీర్ఘ పోరాటం, వెరసి తెలంగాణ రాష్ట్ర సాధన అని తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు సతీష్ చారి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ పటోళ్ల రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎండి భురాన్, ఎండి.అహ్మద్, బిఆర్ఎస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో బయలుదేరారు.

## విద్యాశాఖకు మంత్రిని ఏర్పాటు చేయాలి

### నేడు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్



తూప్రాన్, నవంబర్ 29 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మానుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను స్వచ్ఛందంగా బందుకు పిలుపునిచ్చాయి. శనివారం జరగబోయే రాష్ట్రవ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగే సంవత్సర కాలం అవుతున్న ఇప్పటివరకు రాష్ట్రంలో ఇప్పటివరకు విద్యాకు మంత్రిని ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు అలాగే రాష్ట్రంలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ముఖ్యమంత్రి స్పందించక పోవడం సిగ్గుచేటని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూలు హాస్టల్ లో గురుకులాల్లో అనేక సమస్యలు నెలకొన్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత లేకపోవడం వల్లనే రాష్ట్రంలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవుతుందని అన్నారు. ఫుడ్ పాయిజన్ వల్ల చాలామంది విద్యార్థులు అవస్థలు పడుతూ ప్రాణాల మీదికి వస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దురదృష్ట కరమన్నారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలనీ అన్నారు.

## నిధులు మంజూరు చేయాలని జెడ్ సి ని కలిసిన కార్పొరేటర్



**రామంతపూర్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్లో పలు అభివృద్ధి పనులకోసం, పెండింగ్ లో పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని శుక్రవారం రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. డివిజన్లోని పలు అభివృద్ధి పనుల కోసం పెండింగ్ లో ఉన్న పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరినట్లు కార్పొరేటర్ తెలిపారు. అందుకుగాను జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయడానికి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నూతన అభివృద్ధి పనులు చేపట్టేందుకు దశలవారీగా నిధులు కేటాయించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.


## దుమ్ము ధూళితో.. రోగాల పాలవుతున్న ప్రజలు

### శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్న జనం




**అంబర్ పేట, నవంబర్ 29 (నిఘా న్యూస్):** అంబర్ పేటలో ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా స్థానిక ప్రజలు దుమ్ము ధూళితో సతమతమవుతున్నారు. గత ఆరేళ్లుగా ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం పై భాగంలో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తి కావచ్చిన, కింది భాగంలో పైప్ లైన్ల ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో పైప్ లైన్ల కోసం అంబర్ పేట ప్రధాన రహదారిపై మహంకాళి దేవాలయం సమీపంలో రోడ్డుపై భారీ గోతులు తీస్తున్నారు. ఈ గోతులు తీసే క్రమంలో భారీగా దుమ్ము ధూళి వెలువడుతూ స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి కిరువైపులా ఉన్న వ్యాపార సంస్థలు, ఇండ్లలోకి దుమ్ము చేరుతోంది. ఈ దుమ్ము ముక్కులోకి వెళ్తూ తాము శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు జరుగుతున్నప్పుడు ఎప్పటికప్పుడు నీళ్లు చల్లి దుమ్ము రాకుండా చూడాల్సిన ఫ్లైఓవర్ కాంట్రాక్టర్ ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం ఈ దుమ్ము ధూళి కారణంగా తాము ఇండ్లలో వ్యాపార సంస్థల్లో ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయని వారంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## నేటితో ముగియ నున్న నగర సంకీర్తన



**ఉప్పల్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీగణపతి నాగదేవతా ఆలయంలో ఈనెల 30వ తేదీ శనివారం కార్తీక మాస నగర సంకీర్తన సమారోహా (ముగింపు) మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు అయినవోలు మల్లికార్జున శాస్త్రి తెలిపారు. కార్తీక మాసంలో గత కొన్నేళ్లుగా ఉప్పల్ పట్టణంలోనే విశిష్టంగా కాలనీ పురవీధుల గుండా నగర సంకీర్తన కార్యక్రమం శ్రీశ్రీశ్రీ లక్ష్మి గణపతి నాగ దేవతా ఆలయం ఆధ్వర్యంలో భక్తులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా భక్తి శ్రద్ధలతో కార్తీక మాస నగర సంకీర్తన కార్యక్రమం ప్రతి రోజు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 30వ తేదీ శనివారం ఉదయం 5 నుండి 6 గంటల వరకు నగర సంకీర్తన సమారోహా (ముగింపు) కార్యక్రమం జరుగుతుందని. తదనంతరం ఉదయం 6.30 గంటలకు హోమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సాయంత్రం 5.00 గంటలకు స్వామి వారి పల్లకి సేవ మహోత్సవం,కాలనీ పుర వీధుల గుండా మేళ తాళాలతో స్వామి వారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరుపబడును. కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందగలరని సూచించారు. పల్లకి సేవలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి రావాలని విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**తూప్రాన్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో పట్టణ ప్రజల సేవ, ఆరోగ్యమే ప్రథమ విధిగా భావిస్తూ 16వ వార్డు, ఒకటవ కల్లు కాంపౌండ్ సమీపాన డ్రైనేజీ సరిగ్గా లేక అనేక సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నదున ప్రజల సౌకర్యార్థం నూతన డ్రైనేజీ పనులను 15వ వార్డ్ యందు ప్రజల కోరిక మేరకు డ్రైనేజీ పై పైకప్పును పనులను 16వ వార్డులో కొత్త సిసి రోడ్డు పనులను పరిశీలించిన తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి ముదిరాజ్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, శ్రీశైలం గౌడ్‌తో కలసి చేయుచున్న పనులను పరిశీలించినారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులను చేపట్టాలని కాంట్రాక్టర్ కు తెలియజేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిళ్ళ కృష్ణ ముదిరాజ్, మున్సిపల్ ఏఈ. శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమంలో.. దేశానికి ఆదర్శంగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

### జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి



పహాడీషరీఫ్, నవంబర్ 29 (నిఘా న్యూస్): రైతు సంక్షేమం, అన్నదాతల అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ ప్రజాప్రభుత్వమని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, మీడియా కోఆర్డినేటర్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచేలా వారి సంక్షేమం, అభ్యున్నతికి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే వివిధ పథకాల కింద రూ.54,280 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చుచేసిందని తెలిపారు. "అధికారం చేపట్టిన వెంటనే రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేసింది. కేవలం 27 రోజుల్లోనే దాదాపు 22.22 లక్షల మంది రైతుల కుటుంబాలకు దాదాపు రూ.17,869 కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు పథకాన్ని నిరాటంకంగా కొనసాగించిందన్నారు. ఉచిత విద్యుత్తుకు ఈ ఏడాది రూ.10,444 కోట్లు సబ్సిడీ కింద చెల్లించింది. అధికారం చేపట్టిన తొలి మూడు నెలల్లోనే రైతుభరోసా నిధులను పంపిణీ చేసిందన్నారు. యాసంగి సాగుకు పెట్టుబడి సాయంగా ఎకరానికి రూ.5 వేల చొప్పున మొత్తం 1,57,51,000 ఎకరాలకు రూ.7,625 కోట్లను 69,86,519 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. పంటలు నష్టపోతే రైతులకు పరిహారం అందేలా పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించిందని తెలిపారు. ప్రీమియం చెల్లించేందుకు రూ.1,300 కోట్లు కేటాయించింది. ఎవరైనా రైతులు ఏ కారణంతో మరణించినా రూ.5 లక్షల బీమా పరిహారం బాధిత కుటుంబానికి అందిస్తోందన్నారు. రైతు బీమాకు ప్రీమియం కింద రూ.1,455 కోట్లు చెల్లించింది. గత యాసంగి సీజన్‌లో దాదాపు 9 లక్షల మంది రైతుల నుంచి రూ.10,547 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసింది. వారికి కేవలం మూడు రోజుల్లోనే డబ్బులు చెల్లించిందన్నారు. ప్రస్తుత వానాకాలం సీజన్ నుంచి సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో ఆయా రకాల సాగు పెరిగిందన్నారు. వానాకాలం సీజన్‌లో 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా గతంలో ఎన్నడూ లేనివిధంగా 153 లక్షల టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించేందుకు, వారితో అధికారులు నేరుగా మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకునేందుకు రైతు నేస్తం పథకాన్ని ప్రభుత్వం అమలు చేసిందని పాండురంగా రెడ్డి తెలిపారు.

## డిసెంబర్ రెండు నుంచి.. కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే

### కుష్టు వ్యాధి నివారణ వైద్య ఆరోగ్య అధికారి డా.రవీందర్ యాదవ్



**తాండూరు, నవంబర్ 29 (నిఘా న్యూస్):** వచ్చే నెల డిసెంబర్ రెండవ తేదీ నుంచి 15వ తేదీ వరకు కుష్టు వ్యాధి పరీక్షలను అనుసరించి ఆశా కార్యకర్తలు ఇంకేంటి సర్వే కార్యక్రమం నిర్వహిస్తారని జిల్లా కుష్టు వ్యాధి నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పాలన అధికారి ప్రతీక్ జైన్ ఆదేశానుసారం, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో ఆశా కార్యకర్తలు పర్యటించి, ఇంటింటికి సందర్శించి కుష్టు వ్యాధి సర్వేలో భాగంగా స్పర్శ లేని మచ్చలు, పాలిపోయిన మచ్చలు ఉన్నట్లయితే ఆశా కార్యకర్తలు కుష్టు వ్యాధి లక్షణాలుగా గుర్తించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి డాక్టర్లతో వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయితే మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రజలు ఆశా కార్యకర్తలకు సహకరించాలని కోరారు. కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారు భయాన్ని వీడి, మొహమాటం పడకుండా వైద్య సిబ్బందిని, డాక్టర్లను సంప్రదించాలని కోరారు. కుష్టు వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలో గుర్తిస్తే ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. ఆరు నెలలో వ్యాధి పూర్తిగా నయమవుతుందని ప్రజలకు భరోసా కల్పించారు. కుష్టు వ్యాధి లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే మాత్రం వ్యాధి ముదిరి అంగవైకల్యానికి దారితీస్తుందని స్పష్టం చేశారు. దీంతోపాటు ఇతరులకు సంక్రమించడానికి అవకాశం ఉంటుందని వెల్లడించారు. కావున కుష్టు వ్యాధి నిర్మూలనకు సమాజం సహకరించాలని కోరారు.

## నిర్మలమైన మనసు కోసం.. సత్పురుషుల సాంగత్యం అవసరం

### ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



**ప్యాపిలి, నవంబర్ 29 (నిఘా న్యూస్):** నిర్మలమైన భక్తియే ముక్తికి త్రోవ అని, అటువంటి నిర్మలమైన భక్తిని అలవరచుకోవాలంటే సత్పురుషుల సాంగత్యం అవసరమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ప్యాపిలి లోని శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీఈశ్వర స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోమాతతో, చిన్నారులతో శ్రీ వేంకటేశ్వర స్వామి వేషధారణతో పురవీధుల గుండా అత్యంత కోలాహలంగా శోభాయాత్ర నిర్వహించారు. ఇందులో శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యార్థులు ప్రదర్శించిన కోలాటాలు, ఘోష్, ఆనక్ శంఖు వాయిద్యాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మూడు రోజుల పాటు శ్రీమద్రామాయణం, మహాభారతం భగవద్గీతలపై రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ తొగట సురేశ్ బాబు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు డాక్టర్ దేవి దయానంద సింగ్, ఆలయ కమిటీ నిర్వాహకులు కంచి నరేశ్, రాం ప్రతాప్, సరస్వతి విద్యాపీఠం కోశాధికారి యం.రామాంజనేయులు, వాల్మీకి సంఘం నాయకులు బంగి నాగరాజు, శరశ్చంద్ర నాథ్ సింగ్, రవీంద్ర నాథ్ సింగ్, వి.అశోక్ కుమార్, కె.లక్ష్మీ రంగయ్య, శిషుమందిర్ ప్రధాన ఆచార్యులు డి.రామాంజనేయులు, సహ ప్రధానాచార్యులు యం.వాసు, ఆచార్యులు శ్రీనివాసులు, రమణయ్య, పార్వతి, సరిత, చెక్కభజన, కోలాటం భజన గురువు డి.టి.నాగేంద్రతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



### అనంతగిరి పిఏసిఎస్ చైర్మన్ డేగ బాబు

**అనంతగిరి, నవంబర్ 29 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో రైతును రాజును చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అనంతగిరి పిఏసిఎస్ చైర్మన్ డేగ బాబు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా రైతే రాజు రైతు పండుగను మండల కేంద్రంలోని పిఏసిఎస్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం చైర్మన్ డేగ బాబు మాట్లాడుతూ ఒకే సంవత్సరంలో రైతు రుణమాఫీతో పాటు, రైతు భరోసా ఇచ్చి దేశంలో ఎక్కడా ఎవరూ చేయలేని సాహసం కాంగ్రెస్ ప్రభుత్వంలో సాధ్యం అయిందని,రైతు కళ్ళలో ఆనందం నింపడానికి, రైతులు సంక్షేమం కోసం, రైతుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.దేశ చరిత్రలో ఏక కాలంలో రెండవసారి రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలకేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు బోడపూడి సత్యనారాయణ, కరిష దాసు, శాసయ్య, నాయకులు ముత్తినేనీ కోటేశ్వరరావు, డేగ కొండయ్య, మాదాసు రాంబాబు, సత్యానంద్, అప్పారావు, రైతులు నరసయ్య, అంజయ్య కోటేశ్వరరావు, అంతయ్య, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాచవాని సింగారం లో త్రాగునీటి ఎద్దడి

- రెండు నెలలుగా మంచినీటి సమస్యను పట్టించుకోని కమిషనర్
- ఘట్కేసర్ భాజపా ప్రధాన కార్యదర్శి ప్రభంజన్ గౌడ్



**కాచవాని సింగారం, నవంబర్ 29 (నిఘా న్యూస్):** పోచారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విలీనం అయినా కాచవాని సింగారం గ్రామపంచాయతీ త్రాగునీటి విషయం లో రెంటికి చెడ్డ రేవటిలాగ తయారైందని ఘట్కేసర్ బీజేపీ ప్రధాన కార్యదర్శి ప్రభంజన్ గౌడ్ ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ప్రభంజన్ గౌడ్ మాట్లాడుతూ పలు మార్లు పోచారం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దృష్టికి మంచినీటి సమస్య తీసుకెళ్లినా ఫలితం లేదని ఆగ్రహం వ్యక్తపరిచారు. త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని చెప్పినా కమిషనర్ పట్టించుకోలేదని తెలిపారు. కాచవాని సింగారంలోని ప్రజలు రెండు నెలలుగా త్రాగునీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. పాలకులు సైతం కనీసం ప్రజల సమస్యలు పట్టించుకోక పోవడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు అలసత్వం వీడి కాచవని సింగారం ప్రజల మంచినీటి సమస్యని సత్వరం పరిష్కరించాలని ప్రభంజన్ గౌడ్ డిమాండ్ చేశారు.

## దీక్ష దివస్ కు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



**అడ్డగూడూరు, నవంబర్ 29 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుతున్నాయి. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన దీక్ష దివస్ కార్యక్రమానికి అడ్డగుడూర్ మండల కేంద్రం నుండి బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లడం జరిగింది.

## గ్రామీణ వైద్యుల సంఘం..

### పెబ్బేరు మండల అధ్యక్షులుగా కేఎం భాష



**పెబ్బేరు, నవంబర్ 29 (నిఘా న్యూస్):** పెబ్బేరు ఉమ్మడి మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కేఎం.భాష ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి గంగాధర్, ప్రచార కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, కోశాధికారి భాస్కర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ఆనంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్వామి నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన అద్యక్షుడు కేఎం భాష మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్.ఎం.పి,సేవలు మరువలేనివని, మనిషి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు, మొదట ప్రధమ చికిత్స చేసి ప్రాణాన్ని కాపాడే వ్యక్తులు ఆర్ఎంపీలు అని అన్నారు. గ్రామీణ వైద్యులకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించి వారికి ప్రభుత్వ పరంగా ప్రత్యేక గుర్తింపుగా సర్టిఫికెట్స్ అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతుల కలల పండుగకు కీసర నాయకులు



**కీసర, నవంబర్ 29 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర రైతు వేదిక క్లస్టర్ నుండి ఆకుపచ్చని తెలంగాణ రైతుల కలల పండుగ కార్యక్రమానికి శుక్రవారం కీసర రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున బయలుదేరిన వెళ్లారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింగ్ యాదవ్, వైస్ చైర్మన్ విఠల్ నాయక్, డైరెక్టర్లు ఈగ శ్వేత రాజు ముదిరాజ్, బత్తుల వేణుగోపాల్, అల్లం పూర్ణ యాదవ్, కీసర మండల ఏఓ ఆఫీసర్ మాధవి, కీసర మండల రైతులు ఎం. జంగయ్య యాదవ్, పి.దయానంద్ గౌడ్, కె.రఘుపతి రెడ్డి, ఎం మల్లేష్ యాదవ్, ఎం.లక్ష్మయ్య యాదవ్, దాసరి లచ్చాలు, చిలుక లక్ష్మి, మంత్రాల సుశీల, శివారెడ్డి, ఎన్.రామ్ రెడ్డి, ఎన్ బిక్షపతి, ఎం.పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



**ప్రొద్దుటూరు, నవంబర్ 29 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోన్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో జోరుగా సాగుతోంది. ఈ సభ్యత్వ నమోదుకు ప్రజల నుండి కూడా విశేష స్పందన లభిస్తోంది. దొరసానిపల్లి పంచాయతీ పరిధిలో మండలంలోని దొరసానిపల్లి పంచాయతీ జంగంపేటలో శుక్రవారం పార్టీ క్రియశీలక సభ్యత్వం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాడెం సుధాకరరెడ్డి, ఆగస్థ వెంకటేష్, పెద్ద జమ్మయ్య, చెన్నయ్య, గిరి పాల్గొన్నారు. గోపవరం ఎస్సీ కాలనీలో.. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం గోపవరం పంచాయతీలోని ఎస్సీ నాయకులు గాలిపోతుల సుదర్శన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 33 వ వార్డులో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ఆదేశాల మేరకు వార్డు కౌన్సిలర్ గాజుల శివ జ్యోతి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వం చేయించుకున్న వార్డు ప్రజలు టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు చింతకుంట కుటుబుదిన్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**ప్రొద్దుటూరు, నవంబర్ 29 (నిఘా న్యూస్):** స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో శనివారం ఉదయం 10:30 గంటలకు సాధారణ కౌన్సిల్ సమావేశం జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ భీమనిపల్లె లక్ష్మిదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో అజెండాలో పొందుపర్చిన అంశాలపై ప్రధానంగా చర్చ జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్క కౌన్సిలర్, కో ఆప్షన్ మెంబర్లు పాల్గొనాలని సూచించారు.

# వైభవంగా నాయి బ్రాహ్మణుల వన సమారాధన



**గోకవరం, నవంబర్ 29 (నిఘా న్యూస్):** గోకవరం గ్రామ ఖ్యాతిని దేశ విదేశాలకు వ్యాపింప చేయడానికి కృషి చేస్తానని, విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక యర్రంపాలెం రహదారిలోని మామిడి తోటలో శుక్రవారం నిర్వహించిన గోకవరం మండల నాయి బ్రాహ్మణల సంఘం వన సమారాధన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గోకవరం గ్రామాల్లో పుట్టినందుకు గర్విస్తున్నానన్నారు. తాను చాలా కష్టపడి పైకి వచ్చానని, వంద రూపాయలను చేతిలో పట్టుకొని బతుకు తెరువు కోసం హైదరాబాద్ వెళ్లి, కష్టపడి, శ్రమించి ఈ స్థాయికి ఎదిగానని తెలిపారు. చిన్న, పెద్ద కులం అనే తేడా లేకుండా గ్రామస్తులందరూ ఒకే కుటుంబ సభ్యులు లాగా కలిసికట్టుగా ఉంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ జీవించడం గొప్ప విషయమన్నారు. దేవిచౌక్ శ్రీ కనకదుర్గమ్మవారి మహిమలు చాలా గొప్పవని అమ్మవారు తన ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిందన్నారు. తాను స్వచ్ఛందంగా 4 నుంచి 5 కోట్లు రూపాయలు వివిధ ఆలయాల అభివృద్ధికి, ప్రజా సేవకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మహిళల్లో హైందవ చైతన్యం తీసుకు రావాలనే సంకల్పంతో బంగారు వరలక్ష్మి కానుక నిర్వహించామని, వచ్చే ఏడాది నుంచి మహిళలు అందరికి లబ్ధి చేకూర్చే విధంగా, కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. మహిళలందరూ కలిసికట్టుగా ఒక గ్రూపుగా ఏర్పడి చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే విధంగా ముందుకొస్తే వాటికి సహాయ సహకారం అందిస్తానన్నారు. ఆలా ఏర్పాటు చేసుకున్న పరిశ్రమల ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలని, ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, నాయి బ్రాహ్మణల సంఘం సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు. జీవించడం గొప్ప విషయమన్నారు. దేవిచౌక్ శ్రీ కనకదుర్గమ్మవారి మహిమలు చాలా గొప్పవని అమ్మవారు తన ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిందన్నారు.తాను స్వచ్ఛందంగా నాలుగు నుంచి ఐదు కోట్లు రూపాయలు వివిధ ఆలయాల అభివృద్ధికి, ప్రజా సేవకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మహిళల్లో హైందవ చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో బంగారు వరలక్ష్మి కానుక నిర్వహించామని, వచ్చే ఏడాది నుంచి మహిళలు అందరికి లబ్ధి చేకూర్చే విధంగా, కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. చిన్నపిల్లల కోసం కళా భారతి అనే పేరుతో సంగీతం, నాట్యం క్లాసులు నేర్పిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని పిల్లలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చున్నారు. మహిళలందరూ కలిసికట్టుగా ఒక గ్రూపుగా ఏర్పడి చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే విధంగా ముందుకొస్తే వాటికి సహాయ సహకారం అందిస్తానన్నారు. ఆలా ఏర్పాటు చేసుకున్న పరిశ్రమల ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలని, ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, నాయి బ్రాహ్మణల సంఘం సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.


## మాట తప్పని ఎమ్మెల్యే మేడిపల్లి

### నిర్వాసితులకు కోటిన్నర లక్షల పరిహారం మంజూరు



**రామడుగు, నవంబర్ 29 (నిఘా న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోని వాగుపై గత ప్రభుత్వ హయంలో నిర్మించిన నూతన బ్రిడ్జి పై రాకపోకలను ఇటీవల చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం భూ నిర్వాసిత రైతులను ఒప్పించడమే కాకుండా దగ్గరుండి పనులు పూర్తి చేసి ప్రారంభించిన విషయం విధితమే. కాగా నిర్వాసితులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం నుండి వారికి పరిహారంగా రావలసిన కోటి యాభై నాలుగు లక్షల డెబ్బై మూడు వేల మూడు వందల నలభై ఒక రూపాయలను శుక్రవారం మంజూరు చేయించి తనకున్న నిబద్ధతను చాటుకున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి హరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను నిర్వాసిత రైతులు ఎమ్మెల్యే సత్యంకు ధన్యవాదాలు తెలిపారు.

## శివాలయంలో అగస్త్యేశ్వర కళ్యాణం




**ప్రొద్దుటూరు, నవంబర్ 29 (నిఘా న్యూస్):** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో శుక్రవారం మాస శివ రాత్రి మహా పర్వ దినం సందర్భంగా తెల్లవారుజాము నుండి స్వామి వారికి రుద్ర అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, గోపూజ, గణపతి, నవగ్రహ, రుద్ర హెూమాలు నిర్వహించి, సాయంత్రం స్వామి వారికి అమ్మవార్లకు ఆర్జిత కళ్యాణం ఆలయ ఈఓ కే.రామచంద్రా చార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చకులు, వేద పాఠశాల గురువు, వారి శిష్య బృందంతో నిర్వహించారు. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## జాబ్ మేళాలో.. ఆర్టీడి కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు



**ప్రొద్దుటూరు, నవంబర్ 29 (నిఘా న్యూస్):** స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్ విద్యార్థినిలు ఒమేగా హెల్త్ కేర్ వారు శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళలో మెడికల్ కోడింగ్ విభాగానికి సంబంధించి ఎనిమిది మంది ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఎంపికైన వారిలో ఎస్ భూషర ఫీర్ దోస్, ఆర్ భవ్య, కేఎస్ రోషన్, ఎం.మైథ్లీ, కే.నాజియా, టి.సాయి లావణ్య, వై.వి.స్రవంతి వీరందరూ ఒమేగా హెల్త్ కేర్ బెంగళూరు వారి నిర్వహించిన ఆన్లైన్ క్యాంపస్ డ్రైవ్ లో రిటన్ టెస్ట్, ఇంటర్వ్యూల ద్వారా మంచి మార్కులు సాధించి ఎంపికయ్యారని వీరికి 2. 5 2 ఎల్ పి ఏ ప్యాకేజీ ఆ కంపెనీ ఇస్తుందని వివరించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు కళాశాల కరస్పాండెంట్ తరునేంద్ర శేఖర్, ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి డైరెక్టర్ సుబ్బారాయుడు, అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులను అభినందించారు.

## స్వాతి నక్షత్రం సందర్భంగా.. నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు



**ప్రొద్దుటూరు, నవంబర్ 29 (నిఘా న్యూస్):** దేవదేవునిగా పేరు గాంచిన శ్రీ మహావిష్ణువు అవతారాలలో ప్రసిద్ధమైన లక్ష్మీ నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని అవధూత దత్తపీఠం వారి ఆధ్వర్యంలోని శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయ సముదాయంలోని ఉపాలయంలో వున్న శ్రీ సుదర్శన లక్ష్మీ నరసింహ స్వామి వారికి, పట్టణంలోని యర్రగుంట్ల బైపాస్ రోడ్డు లోని సినీ హబ్ సమీపంలో ఉన్న శ్రీ మహాలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి ఆలయంలో, మండలంలోని నరసింహాపురం గ్రామంలో వున్న ప్రసిద్ధ లక్ష్మీనృసింహ స్వామి వారి ఆలయంలో ఆలయ మూలవిరాట్టు లకు ప్రాత:కాలం నుండి విశేష గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పుష్పాలంకరణ, అర్చనలు, పూజలు, మహా నివేదనం, మహా మంగళ హారతి వంటి కార్యక్రమాలు వైభవోపేతంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. నరసింహాపురం గ్రామంలో భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు.

## నూకల మర్రి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు

**వేములవాడ, నవంబర్ 29 (నిఘా న్యూస్):** వేములవాడ రూరల్ మండలం లోని నూకలమర్రి గ్రామంలో 2 కోట్ల 33 లక్షల 72 వేల రూపాయలతో 33/11 కె వి సబ్ స్టేషన్ ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరు చేయించడంతో చుట్టూ పక్కల గ్రామస్తులకు కరంట్ కష్టలు తిరనున్నాయని సబ్ స్టేషన్ మంజూరు పట్ల గ్రామస్తులు,రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి రాజన్న దర్శనార్థం వచ్చిన నేపథ్యంలో ఆలయ అభివృద్ధితో పాటు పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేశారు.

# రైతు పండుగను విజయవంతం చేద్దాం

### మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి



**పెబ్బేరు, నవంబర్ 29 (నిఘా న్యూస్):** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా పాలన విజయోత్సవ సభను ఉమ్మడి పెబ్బేరు మండలం నుంచి పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని,ఇట్టి బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతారని రైతు పండుగ సదస్సు బహిరంగ సభకు ఉమ్మడి పెబ్బేరు మండలం నుంచి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని మార్కెట్ చైర్మన్ ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి,వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్కే శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు,మాజీ ప్రజా ప్రతినిధులకు నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచించారు. స్వేచ్ఛగా అన్నివర్గాల ప్రజలు రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో సెక్రటేరియట్‌లో పనులు చేసుకొనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వీలు కల్పించిందన్నారు.ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీనిద్వారా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఎంత నిజాయితీగా, స్వేఛ్ఛా యుత వాతావరణంలో జరుపుకుంటున్నామో ప్రజలకు తెలియజేయ నున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, దయాకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, సురేందర్ గౌడ్, బూరమోని రాములు యాదవ్, గంధం రాజశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మోతె రాములు, నరసింహనాయుడు, బీరం రాజశేఖర్ రెడ్డి, ఆవుల కురుమూర్తి, యాపర్ల రామిరెడ్డి, గుమ్మడం కురుమన్న, తిప్పాయిపల్లి మహేశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేష్, మల్లేష్ యాదవ్, సత్యనారాయణ రెడ్డి, గోవిందు, సర్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

# హై బిపితో పక్షవాతం వచ్చే ప్రమాదం

### జనరల్ మెడిసిన్ డాక్టర్ హర్షిత



**హైదరాబాద్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** అధిక రక్తపోటుతో పక్షవాతం వచ్చే ప్రమాదం అధికమని, అధిక రక్తపోటుతో ఉండే యుక్త వయసులో ఉన్న యువకులకు సైతం పక్షవాతం రావడానికి ఆస్కారం ఉందని, అదేవిధంగా గుండెపోటు కిడ్నీ సమస్యలు అధికమవుతాయని డిప్యూటీ సివిల్ సర్జన్ జనరల్ మెడిసిన్ డాక్టర్ హర్షిత స్పష్టంగా వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని అమీర్ పేట్ జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్, ఆర్.ఎం.ఓ.డాక్టర్ వినాయక్ రావ్ ఆధ్వర్యంలో తనతో పాటు వివిధ వైద్య విభాగాల వైద్య నిపుణులు వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. బీ.పీ సమస్యతో ఉండే ప్రజలు సమయానుసారంగా మాత్రలు తీసుకోవాలని సూచించారు. బి.పి.మాత్రలు తీసుకోవడం విస్మరిస్తే పక్షవాతం రావడానికి ఆస్కారం ఉంటుందని స్పష్టం చేశారు. అధిక ప్రజలకు తెల్లారు జామునే పక్షవాతం వస్తుండడం విశేషమని తెలిపారు. పక్షవాతానికి లక్షణాలు తెలిపారు. మాటలు స్పష్టంగా మాట్లాడడానికి రాకపోవడం, చేతులు కాళ్లు మొద్దు బారి పడటం, సరిగ్గా నిలబడకుండా పోవడం తదితర లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత డాక్టర్లను సంప్రదించి, త్వరితగతిన వైద్య సేవలు పొందితే వ్యాధి పూర్తిగా నయమవుతుందని ప్రజలకు భరోసా కల్పించారు. ఆరోగ్యనియమావళిలో భాగంగా పాటించవలసిన ఆరోగ్య పద్ధతులను వెల్లడించారు. మద్యం సేవించడం, ధూమపానం చేయడం అలవాటు ఉన్నవారు పూర్తిగా నిషేధించడమే శ్రేయస్కరం అన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా సమతుల్యంగా భుజించాలని సూచించారు. భోజనంలో తాజా ఆకుకూరలకు, కూరగాయలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. భోజనంలో ఉప్పు శాతాన్ని తగ్గించాలని సూచించారు. ప్రతి చిన్న విషయానికి ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు కృషి చేయాలన్నారు. ఉన్న సమయంలో కొంత సమయం వ్యాయామానికి కేటాయించడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు.ఆరు నెలలకు ఒకసారి డాక్టర్లను సంప్రదించి, బీ.పీ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. ఆరోగ్య నియమావళి పాటించి ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# టిపిఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



**భువనగిరి, నవంబరు 29 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ మండల కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి లో జరగబోయే టీపీఎఫ్ జిల్లా మహాసభల కరపత్రాలను మండల కేంద్రంలోని భువనగిరి బస్టాండ్ వద్ద ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిపిఎఫ్ జిల్ల కో,కన్వీనర్ కావలి యాదయ్య, మండల కన్వీనర్ రాపోలు పవన్ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ బెల్లి లలిత ఆశయసాధనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సందర్భంలో ఏర్పడిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఉద్యమ శక్తులను ఏకం చేసి ఉద్యమాన్ని తీవ్ర స్థాయికి తీసుకెళ్లింది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూ పదిహేను ఏళ్ళ ఈ ప్రయాణంలో అనేక త్యాగాలు చేసి ప్రజల ప్రజాస్వామిక హక్కుల సాధన కోసం పోరాడుతూ తెలంగాణ ప్రజా ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ద్వితీయ మహాసభలను డిసెంబర్ 14 న జరుపుకుంటున్న వేల ఈ సభలను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, పీడిత ప్రజలు అరవై ఏళ్లుగా నిజాం పాలనకు వ్యతిరేకంగా,ఆంధ్ర వలస దోపిడీ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు మరోసారి దోపిడీ దొంగల పాలయ్యిందన్నారు. ఏ హక్కుల కోసమైతే పోరాడామో అందుకు భిన్నంగా మరింత దోపిడీకి గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ ఉద్యమాన్ని సెంటిమెంట్ ను అడ్డుపెట్టుకుని అధికారం పొందిన కేసిఆర్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనంతా నిరంకుశ దోపిడీ పాలనే కోనసాగిందని అనేక వాగ్దానాలు చేసి, ప్రజలను మోసం చేసి ప్రశ్నించి పోరాడే ప్రజల హక్కులను కాలరాసిందని భారీ ప్రాజెక్టులు అబివృద్ధి పేర ప్రజలను విస్థాపనకు గరిచేసి కాంట్రాక్టు టెండర్లతో పెట్టుబడి దారులతో చేతులు కలిపి వేలకోట్ల రూపాయలు దోచుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చెసిందని అందుకే ప్రజల చేతిలో తీవ్ర ఓటమిపాలైందని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తుంది. ఎన్నికల్లో ఏడవ గ్యారంటీగా హామీ ఇచిన ప్రజాస్వామిక హక్కు ను కాలరాసి ప్రజలపై అక్రమ కేసులు పెడుతుందని ప్రజల మౌలిక సమస్యలను పక్కన పెట్టి అబివృద్ధి పేర ప్రజా వ్యతిరేక పాలనే నడుపుతుందని అంతిమంగా ఎన్నికల్లో గెలిచిన ఏ పార్టీ అయినా అవే దోపిడీ విదానాలు కోనసాగిస్తున్నయని అందుకు వ్యతిరేకంగా ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికై ప్రజల ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం ప్రజలు నిరంతరం ఈ దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఉందని ఆ సందర్భంలోనే తెలంగాణ ఉద్యమం నుండి పనిచేస్తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధనకై పోరాడుతున్న వేల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తెలంగాణ ప్రజా ఫ్రంట్ తో కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దగా పడ్డ తెలంగాణ రచయిత తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నయ్య, ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపల్ డాక్టర్ చింతకింది కాసిం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ ఆర్. నాగభూషణం, పాశం యాదగిరి,సామ మల్లారెడ్డి, సీనియర్ అడ్వకేట్ నాగారం అంజయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్,సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మైలారం సత్యం అమిద్ పాషా తదితరులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కో కన్వీనర్ శీలం స్వామి,మంతిని రవి, పోలేపాక నవీన్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**వేములవాడ, నవంబర్ 29 (నిఘా న్యూస్):** వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట మండలంలోని మరిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారు చదువుతోపాటు ఆటల్లో రాణించేలా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.

## మేడ్చల్ ఉపాధ్యాయ... కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షులు గా మధు సూధన్ రెడ్డి





**మేడ్చల్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన టీచర్స్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో అధ్యక్షులుగా మేడ్చల్ మండలం పి ఆర్ టి యు అధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డిని, ఏడుగురు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎలక్షన్ ఆఫీసర్ గా రమేష్ బాబు విచ్చేసి వచ్చే ఐదు సంవత్సరాలకు గాను అధ్యక్షులుగా ఆర్ మధుసూదన్ రెడ్డి, ట్రెసరర్ గా జె.ప్రేమ్ కుమార్, ఐ.జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా కుమార్,వైస్ ప్రెసిడెంట్ గావి వెంకట్ రెడ్డి, మురళి కృష్ణ మూర్తి, పుష్పలత ను డైరెక్టర్లు గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాని వారికి త్వరలోనే రుణమాఫీ

### వ్యవసాయ అధికారి ప్రమోద్ కుమార్



**ధర్మపురి, నవంబర్ 29 (నిఘా న్యూస్):** నియోజకవర్గం ధర్మారం మండలంలోని రైతులకు రుణమాఫీ పథకం కింద 6699 ఖాతాలలో రూ.51.63 కోట్లు జమ అయ్యాయని మండలం ఇన్చార్జి వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కొన్ని సాంకేతిక కారణాలతో 1849 రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రుణమాఫీ కానీ రైతుల వివరాలను ప్రభుత్వానికి పంపించామన్నారు. కుటుంబ నిర్ధారణ చేసేందుకు మూడు నెలల సమయం పట్టిందన్నారు. రుణమాఫీ కాని వారికి త్వరలోనే రుణమాఫీ అవుతుందన్నారు. సన్న రకం వడ్లకు కనీస మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ సీజన్ లో పీఏసీఎస్,ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా 82,121 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటివరకు 1022 మంది రైతులకు బోనస్ ధర కింద రూ.3.35 కోట్లు రైతుల ఖాతాలలో జమ చేయటం జరగిందని వ్యవసాయ అధికారి తెలిపారు.

## మానసిక వికలాంగుల.. ఆశ్రమాన్ని సందర్శించిన న్యాయ సేవ అధికారి



**టేకుల సోమారం, నవంబరు 29 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని సందర్శించి ఆశ్రమంలో వసతిని పరిశీలించి ఆశ్రమంలో వసతులను మెరుగుపర్చడానికి తగు సూచనలు చేసారు. మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డీ.అబ్దుల్ మజీద్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నకిరేకంటి మొగులయ్య, నోముల స్వామి, ప్యానల్ అడ్వకేట్ దంతూరి సత్తయ్య, సూపరింటెండెంట్ జి.గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి.. సిసిఎస్ చేస్తున్న కృషి అభినంద నీయం

### చర్లపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి



**కాప్రా, నవంబర్ 29 (నిఘా న్యూస్):** నాలుగున్నర ఏళ్ల కాలంగా చర్లపల్లి కాలనీల ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారం కోసం చర్లపల్లి కాలనీల సమాఖ్య చేస్తున్న కృషికి చర్లపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సిసిఎస్ కమిటీ సభ్యులు గురువారం ధన్ పాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మా రెడ్డి, ఉపాధ్యక్షులు గంప కృష్ణ, పనగట్ల చక్రపాణి గౌడ్, కట్కూరి బుచ్చిరెడ్డి, యావపురం రవి, శ్రీనివాస నాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సారా వినోద్ ముదిరాజ్ బివి నరసింహారెడ్డి, రామిని తిరుమలేష్, రవి గుప్తా, పెంటేష్ శ్యామ్, జె సుధాకర్, రాకేష్, కరీం తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఆర్డిఓ


### పౌష్టికాహారంతోనే విద్యార్థుల ఎదుగుదల



**నిజాంపేట్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా బాచేపల్లిలో శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డిఓ అశోక్ చక్రవర్తి పాఠశాలలో రిజిస్టర్ చెక్ చేశారు. పాఠశాల పనితీరును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థి సంక్షేమం విద్యా నాణ్యత కార్యచరణ సామర్థ్యం వంటి కీలక అంశాలను నిర్దేశించిన ప్రమాణాలను అనుగుణంగా ఉండేలా చూడటం ఈ పర్యటన ప్రాథమిక ఉద్దేశం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి. మధ్యాహ్న భోజనం పిల్లలతో కలిసి చేయాలి. తద్వారా నాణ్యత ఎలా ఉందో తెలుస్తుంది విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కలుగుతుంది. విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. అత్యవసర సమయంలో విద్యార్థులకు వైద్య సహాయంఅందించాలని ఆర్డిఓ అశోక్ చక్రవర్తికి ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ నాగజ్యోతి ఆర్ఐ జాన్సన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బోన్ టెస్ట్ చేశారు, నియామకం మరిచారు

### అంగన్వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కరించండి



**వేములవాడ, నవంబర్ 29 (నిఘా న్యూస్):** ఏఐటీయూసీ కార్మిక భవన్ సుభాష్ నగర్ లో జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు అజ్జ వేణు,కదారి రాములు అంగన్వాడీ సమస్యలపై మాట్లాడుతూ రిటైర్ అయిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు బోన్ టెస్ట్ చేసి ఏజ్ నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందని, కానీ రిటైర్ మెంట్ బెనిఫిట్ కానీ విధుల్లోకి తీసుకోవడం కానీ చేయడం లేదు.కావున వెంటనే టెస్ట్ రిపోర్ట్ ల ఆధారంగా ఆయాలు, టీచర్లకు న్యాయం చేయాలని అలాగే రిటైర్ అయిన వారికి టీచర్ కు 2 లక్షలు,ఆయాకు లక్ష ఇవ్వాలని తరువాత 2 వేల రూపాయల ఆసరా పెన్షన్ ఇవ్వాలని, ఖాళీ అయిన ఆయా, టీచర్ సెంటర్లలో నూతన నియామకాలు చేపట్టాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. తక్షణమే టీచర్లు, ఆయాలను రెగ్యులరైజ్ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సేవలు వినియోగించుకుంటున్నాయని వారిని 50 సంవత్సరాల సేవలను గుర్తించి వెంటనే రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. అనంతరం డి డబ్ల్యు ఓకి వినతి పత్రాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో మీసం లక్ష్మణ్, జక్కుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



**భూ పోరాట కేంద్రంలో సిపిఐ పార్టీ సభ్యుడు కే.రాములు శుక్రవారం ఉదయం అకస్మాత్తుగా మరణించారు. వారికి సిపిఐ పార్టీ జెండా కప్పి పూలమాలవేసి జోహార్లు అర్పించిన సిపిఐ నేతలు సామిడి శేఖర్ రెడ్డి పబ్బతి లక్ష్మణ్ అజ్మీరా హరి సింగ్ నాయక్ రమావత్ సుక్రు నాయక్, శ్రీదేవి అరుణ్ కుమార్ నారాయణ రెడ్డి తదితరులు.**

*-అబ్దుల్లాపూర్ మెట్, నవంబర్ 29 (నిఘా న్యూస్):*

# రైతన్నకి అండగా తెలంగాణ ప్రభుత్వం

### మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి




**అబ్దుల్లాపూర్ మెట్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** రైతన్నకి అండగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధ్వర్యంలో రైతులు సంతోషంగా ఉన్నారని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధి బాటసింగారంలోని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న రైతు పండుగ గురించి పాలకవర్గం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతులకు రుణమాఫీ చేసి రైతుల కళ్లలో సంతోషాన్ని నింపిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కిందని మిగతా రైతులకు కూడ ఈ నెల 30న రుణమాఫీ జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వరి దిగుబడిలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని రైతులు పండించిన సన్నాలకు రూ.500ల బోనస్ ఇచ్చిన చరిత్ర మన ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని రైతులంతా సంబరాల్లో ఉన్నారని అన్నారు. కొహెడ ప్రాంతంలో సుమారు 2 వేల కోట్లతో సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సహకారంతో సమీకృత మార్కెట్ నిర్మాణం ప్రతిపాదనలు తుది దశలో ఉన్నాయని త్వరలో శంకుస్థాపన చేస్తారని అన్నారు. సంక్రాంతి లోపు ఎకరానికి 7500 చొప్పున రెండు పంటలకు కలిపి 15 వేలు అందిస్తామని రైతుల పట్ల ఇంత ప్రేమ చూపించి రైతును రాజు చేస్తూంటే ప్రతిపక్షాలు బురద రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో రైతులకు ఎటువంటి రుణమాఫీ చేయకుండా రైతు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వకుండా రైతును మోసం చేసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిదని అన్నారు. నేడు నవంబర్ 30 శనివారం సిఎం రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు సదస్సులో లక్షలాది రైతులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సిహెచ్ బాస్కర చారి మార్కెట్ డైరక్టర్ లు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన నేతలు




**రామంతపూర్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** రామంతపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పలు పార్టీల నేతలు సందర్శించారు. ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు ఎర్రం శ్రీనివాస్, సిపిఎం నాయకులు భీష్మ చారి, కుమారస్వామి మైత్రి ఎస్సీ ఎస్టీ సంఘం నాయకులు జి.విజయ్ కుమార్, బిక్షపతి, జి.నరేందర్ లు ప్రధానోపాధ్యాయులని కలిసి విషయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రాంగణంలో మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 307,హై స్కూల్ విద్యార్థులు 715 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ స్కూల్ నందు చదువుకోడానికి సరిపడే క్లాస్ రూములు లేక పోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. వాడుకోవడానికి మంచినీటినల్లా ఉన్నప్పటికీ నీరు సరిపోక అనేక ఇబ్బందులు పడుతున్నారు. త్రాగునీరు లేక పోవడంతో విద్యార్థులు చాలా అవస్థలు ఆడుతున్నారు. మధ్యాహ్నం భోజనం తయారు చేయుటకు గది లేకపోవడంతో బహిరంగ ప్రదేశంలో వంట చేస్తున్నారు. వర్షం వచ్చినప్పుడు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. మధ్యాహ్న భోజనం బాగా ఉన్నప్పటికీ కొంత క్వాలిటీ పెంచి క్వాంటిటీ పెంచవలసిన అవసరం ఉన్నది. ఇప్పటికైనా అధికార స్పందించి సమస్యలను పరిష్కరించవలసినదిగా ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు డిమాండ్ చేశారు.

## గురుకుల పాఠశాలలో.. విద్యార్థులకు పోలీసుల అవగాహన



**మేడిపల్లి, నవంబర్ 29 (నిఘా న్యూస్):** రాచకొండ పోలీస్ కమిషనరేట్, మేడిపల్లి మండలం లోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో పోలీస్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి డివిజన్ ఏసిపి ఎస్.చక్రపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ మంచి క్రమశిక్షణ పాటించాలని, భావి భారత భవిష్యత్తు విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని, ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకుని మంచిగా కష్టపడి చదవాలని కోరారు. ఉపాధ్యాయులను గౌరవించాలని, వారు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వినాలని, తప్పు చేస్తే దండన తప్పదన్నారు. ఎట్టి పరిస్థితులలో నేరాలలో (క్రైమ్ లో) ఇన్వాల్వ్ కాకూడదని, చెడు పనులు చేయకూడదని విద్యార్థులకు సూచించారు. మేడిపల్లి ఇన్స్పెక్టర్ ఆర్.గోవిందరెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్,మత్తు పానీయాలు జోలికి వెళ్లకూడదని, మంచిగా చదువుకోవాలని పుట్టిన గ్రామానికి తల్లిదండ్రులకు అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరారు. సమాజంలో మంచి ఉన్నత స్థానంలో పేరు పొందాలని, సత్ప్రవర్తన కలిగి ఉండాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం సహ పంక్తి భోజనం చేశారు. విద్యార్థులకు అందుతున్న విద్యను, భోజన సదుపాయాలను, వసతులను, పరిసరాలను, ఆహార పట్టికను పరిశీలించారు. ప్రిన్సిపాల్ శంకర్ ను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం



**బిక్కవోలు, నవంబర్ 29 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 68వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల బాల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్ల వీర ప్రభాకర్ రావు వ్యవహరించగా ముఖ్యఅతిథిగా బిక్కవోలు మండల ఎస్సై వాసంశెట్టి రవిచంద్ర కుమార్ హాజరయ్యారు. ముందుగా వందేమాతర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించి జాతీయ పతాకం క్రీడా పతాకాన్ని ముఖ్య అతిథులచే ఆవిష్కరించారు. అనంతరం 13 జిల్లాల నుండి విచ్చేసిన క్రీడాకారులచే ముఖ్యఅతిథికి గౌరవ వందనాన్ని అందజేశారు. రాష్ట్ర జాతీయ క్రీడాకారులచే క్రీడాజ్యోతిని ముఖ్యఅతిథిగా వెలిగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రవిచంద్ర కుమార్ మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి జీవితంలో ముందుకు వెళ్లాలని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని కూడా పొందవచ్చని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బాల్ బ్యాడ్మింటన్ క్రీడకు విశేష కృషి చేసిన కీర్తిశేషులు మానుకొండ వీర రాఘవ రెడ్డిని కొనియాడుతూ వారికి సభా ముఖంగా అంజలి ఘటించారు. ఈ కార్యక్రమం రెండు రోజులపాటు జరగనున్నట్లు తూర్పుగోదావరి జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి స్వామి తెలియజేశారు. కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా డి ఎస్ డి ఓ శేషగిరిరావు స్టేట్అబ్జర్వర్ రజిని తూర్పుగోదావరి జిల్లా టిడిపి అసోసియేషన్ అధ్యక్షులు ప్రసాద్ అనపర్తి జోన్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పి.శ్రీనివాసరెడ్డి కార్యదర్శి టీవీ రాఘవరెడ్డి సింహాద్రి రావు వై.బంగారు రాజు మానుకొండ ధనరాజ్ అప్పారెడ్డి యువ రాజారెడ్డి ప్రభాకర్ రెడ్డి జావేద్ వికేఆర్ తంబి వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు క్రీడాభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టాలు కఠినతరం

- ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు
- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాధ స్వామి



**మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా స్థాయి సలహా కమిటీ చైర్మన్ డాక్టర్ టి రఘునాథ స్వామి ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైసోరీ కమిటి ( డిఎల్ఎసి) సభ్యులతో ప్రత్యేక సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టం 1994 రూల్స్ 1996 పై అల్ట్రాసౌండ్ సోనోగ్రఫీ కేంద్రాలు, జన్యు సలహా కేంద్రాలు, జన్యు ప్రయోగశాలలు, ఇమేజింగ్ కేంద్రాల స్థాపన కోసం దరఖాస్తు చేస్తున్న కొత్త సంస్థల ఆమోదంపై చర్చించారు. చట్టం ఖచ్చితమైన అమలు కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. జిల్లా స్థాయి సలహా కమిటీ తాజా సంస్థలు, పునరుద్ధరణల కోసం దరఖాస్తులను పరిశీలించి ఆమోదించారు. గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టం ఖచ్చితంగా అమలు కోసం కమిటీ సభ్యులు విలువైన సలహాలు అందించారు. సమావేశాన్ని ఉద్దేశించి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి మాట్లాడుతూ ప్రైవేట్ హెల్త్ ఫెసిలిటీలో ఇప్పటివరకు నమోదు కాని సౌకర్యాలలో లింగ నిర్ధారణ నిర్వహించడం లేదా సహాయం చేయడం చట్టరీత్యా నేరమని ఆయన తెలిపారు. అబ్బాయి లేదా అమ్మాయి లింగ ఎంపిక నిషేధించబడింది. ఈ సమావేశంలో డాక్టర్ గురు భార్గవ్ శిశువైద్యుడు,సభ్యుడుడాక్టర్స్వర్ణలత, గైనకాలజిస్ట్, సభ్యురాలు డాక్టర్.డి.స్వర్ణలత, జన్యు శాస్త్రవేత్త, సభ్యురాలు హైమవతి, ఎన్జీఓ, సభ్యురాలు సమావేశానికి హాజరయ్యారు.



**రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీక్షా దివస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ సీనియర్ నాయకులు వీ.బీ.నరసింహ ఎదుల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, బాలు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.**

*-చిలుకా నగర్, నవంబర్ 29 (నిఘా న్యూస్):*

## నేడు పౌర హక్కుల దినోత్సవం

### నెమలి కాల్వ గ్రామంలో నేడు గ్రామసభ: ఎమ్మార్వో



**వలిగొండ, నవంబర్ 29 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో నవంబర్ 30 వ తేదీని పౌర హక్కుల దినోత్సవంగా నిర్వహించుటకు మండలంలోని షెడ్యూల్ కులాల ఆవాస కేంద్రాలలోని ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్వో తెలిపారు. ఒక ప్రభుత్వ అధికారి చొప్పున షెడ్యూల కులాల ఆవాస కేంద్రంలోని సనాతన మూఢ నమ్మకాలను తొలగించుటకు అంటరానితనం గురించి ప్రతి ఆవాస కేంద్రంలో పరిసరాలను పరిశీలించి వసతి కల్పన గురించి ప్రతి అధికారి ప్రభుత్వం జారీ చేసిన ఆర్థిక వసతుల గురించి అవగాహన కల్పించుటకు ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి షెడ్యూల్ కులాల ప్రజలకు అవగాహన కల్పించాలని మండల తహసీల్దార్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం నెమలి కాల్వ గ్రామంలో షెడ్యూల్ కులాల ఆవాస కేంద్రంలో గ్రామసభ నిర్వహించ బడును.ఈ గ్రామ సభకు మండల స్థాయి శాఖల అధికారులు పాల్గొని షెడ్యూల్ కులాల ఆవాస కేంద్రలలో వారికి అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

## 7వ వార్డులో 40 లక్షలతో అభివృద్ధి పనులు



**పెద్దఅంబర్ పేట్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి 7వ వార్డులోని స్వగృహ కాలనీలో స్థానిక వార్డు కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రూ.40 లక్షలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శుక్రవారం చైర్ పర్సన్ పందుగల జయశ్రీ ముఖ్యఅతిథిగా హాజరై వార్డు కౌన్సిలర్ తో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ జయశ్రీ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టి పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయశేఖర్ రెడ్డి, కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ లు పసుల రాజేందర్ సిద్ధంకి కృష్ణారెడ్డి, బొర్ర అనురాధ సురేష్, కో ఆప్షన్స్ సభ్యులు కలీం డిఈఈ శివానందం కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### మండల ప్రత్యేక అధికారి బుచ్చయ్య




**ధర్మపురి, నవంబర్ 29 (నిఘా న్యూస్):** నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని డిపిఓ,మండల ప్రత్యేక అధికారి వీర బుచ్చయ్య తనిఖీ చేశారు.మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని,హాస్టల్ ని డిపిఓ వీరబుచ్చయ్య పరిశీలించారు.హాస్టల్లో ఉన్న వసతులు,విద్యార్థులకు వండి పెడుతున్న వంటను డైనింగ్ హాల్, కిచెన్ ను పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని ఏ విధంగా రోజు వండుతున్నారని మెనూ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఐ. ప్రవీణ్ కుమార్, కార్యదర్శి కె.రవి,ఆదర్శ పాఠశాల హెచ్.బి. ఇంఛార్జి ప్రిన్సిపాల్ ప్రదీప్ కుమార్,ఎస్ఓ విజయలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బెల్లంకొండ మండలం లోని శ్రీ కొళ్ళురు ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో దక్షిణామూర్తి ఫౌండేషన్ నాగిరెడ్డిపాలెం బెల్లంకొండ అయ్యప్ప అన్నదాన కమిటీ తరపున అర్చకులకు అయ్యప్ప స్వాములు శ్రీ దక్షిణామూర్తి స్వామి వారి చిత్రపటం బహుకరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గురు స్వామి బాలు, అంజి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

*-బెల్లంకొండ, నవంబర్ 29 (నిఘా న్యూస్):*

## ప్రజాపాలనపై కళా యాత్రల విస్తృత ప్రచారం



**మల్కాజ్గిరి, నవంబర్ 29 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగాప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నది. అందులో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 'తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో రెండు బృందాల ప్రజా పాలన కళాయాత్ర లు శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి. మేడ్చల్ మండలం మైసిరెడ్డిపల్లి, లింగాపూర్, రాజ బొల్లారం గ్రామ పంచాయతీ పరిసర ప్రాంతాలలో మూడు చింతలపల్లి మండలం లింగాపూర్ తండా, మూడు చింతలపల్లి పోతారం గ్రామ పంచాయతీ పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలతో ప్రచారం కళా బృందాలు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమాలలో బిల్ కలెక్టర్ రాజు,బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం సహకార సంఘంలో రైతు పండుగ



**ధర్మపురి, నవంబర్ 29 (నిఘా న్యూస్):** నియోజకవర్గం ధర్మారం మండలంలోని వ్యవసాయ సహకార సంఘం మేడారంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు పండగ కార్యక్రమంలో నంది మేడారం సహకార సంఘం చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బలరాం రెడ్డి మాట్లాడుతూ మా సహకార సంఘంలో ప్రభుత్వ రుణమాఫీలో భాగంగా 460 మంది మెంబర్లకు 3,50,77,427/- రూపాయలు మాఫీ కావడం జరిగిందన్నారు. మిగతా309 మందికి కావాల్సి ఉందని, అలాగే మా సహకార సంఘం ఆధ్వర్యంలో 17 సెంటర్లలో వరి ధాన్యం కొనుగోలు జరుగుతున్నయని తెలిపారు. అందులో 9 సెంటర్లలో ఇంతవరకు సన్న రకం ధాన్యం కేంద్రంలో అమ్మిన 638 మంది రైతులకు 2,24,03,200/- రూపాయలు బోనస్ రూపంలో ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. బోనస్ ఇవ్వడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతుల పాల్గొన్నారు.

## కుల గణన చేసి.. చేతులు దులుపుకుంటే ఊరుకునేది లేదు

- దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలి
- దామాషా ప్రకారం రాజ్యాధికారంలో వాటా కల్పించాలి
- డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్



**వరంగల్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సమగ్ర కుటుంబ కుల గణనను కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అమలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం గీసుకొండ మండలంలోని ఎల్కుర్తి హవేలిలో ఇంటింటి కుటుంబ సర్వేను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం కులగణన చేసి చేతులు దులుపు కోకుండా ఆయా కులాల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాలకు రాజ్యాధికారంలో వాటాను కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్ వెంకటలక్ష్మి, డిబీఎఫ్ జిల్లా నాయకులు మంద మన్మద్ కుమార్,పోడేటి జాన్ మార్షల్, మంద ఉమ, పోలేపాక ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పిఎంసి పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**మేడిపల్లి, నవంబర్ 29 (నిఘా న్యూస్):** మేడ్చల్ నియోజకవర్గం లోని పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4, 9, 19, 21,26 వార్డులల్లో రూ.2.30 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు గాను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ తో కలిసి స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, స్థానిక కార్పొరేటర్లు, పిఎంసి కమిషనర్ జి.రఘు, డీఈ సాయినాథ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమర వీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




**సంగారెడ్డి, నవంబర్ 29 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే ధక్కిందని బిఅర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమం ఐదు నియోజక వర్గ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్గా ఉన్నాప్పుడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో నిర్లక్ష్యానికి గురైందన్నారు. 60 ఏండ్లుగా అనేక పోరాటాలు చేసిన స్వరాష్ట్ర సంకల్పం నెరవేరలేదని తెలిపారు. స్వరాష్ట్ర సాధన లక్ష్యం అనే ఉక్కు సంకల్పంతో మహా దీక్ష 11 రోజులు చేపట్టిన నాయకుడు కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో ముందుకు సాగారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ దీక్ష చేపట్టారన్నారు. అనంతరం దీక్ష దివస్ ఇన్చార్జి దేవీ ప్రసాద్ మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం అలుపేరుగని పోరటం చేసిన మహా నాయకుడు కేసీఆర్ తెలిపారు. ఉద్యమ చరిత్ర యువతకు తెలుపని సూచించారు. రాష్ట్ర నేను మీకు చెప్పిన కదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల్ని మోసం చేసే ప్రభుత్వం తెలిపారు. 2011 లో జరిగిన ఉద్యమ సమ్మె లో అన్ని వర్గాలు ప్రజలు మద్దతు పలికినారని పేర్కొన్నారు. బిఅర్ఎస్ ప్రభుత్వం లో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. నేడు రైతులది అయో మయంలో ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో బి అర్ ఎస్ పార్టీ భారీ విజయాలు సాధించా నున్నదని తెలిపారు. కేసీఆర్ వల్లే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. రాష్ట ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. పార్టీ కార్యకర్తలు ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండాలని తెలిపారు. ఎవరు పార్టీ మారిన నష్టం లేదని మంచి నాయకత్వం ఉందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఅర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. అమరులైన ఉద్యమకారుల కుటుంబాలకు 1400 ఉద్యోగాలు కల్పించి ఆదుకున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని పేర్కొన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులు అనేక సంక్షోభాలకు లోనవుతున్నరన్నారు. రైతులకు అనేక సంక్షేమ పథకాలు తెచ్చి ఆదుకున్న ఘనత కేసీఆర్ కే దక్కిందని తెలిపారు. రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి బిఅర్ఎస్ ప్రభుత్వం రనున్నదని పేర్కొన్నారు. కేసీఆర్ లక్ష్య సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చెయాలని కోరారు. కాంగ్రెస్ మోసపు మాటలను ప్రజలకు తెలుపాలని పేర్కొన్నారు. పార్టీలో అలకలు ఉండరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావ్,నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ నరహరి రెడ్డి, బిఅర్ఎస్ పార్టీ నాయకురాలు మందుల వరలక్ష్మి, డిసిసిబి చైర్మన్ శివకుమార్, వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, సిడిసి మాజీ చైర్మన్ బుచ్చిరెడ్డి, నాయకులు విజేందర్ రెడ్డి, డా.శ్రీహరి, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పెరుగుతున్న ఆహార కల్తీ ఘటనలు

### అరికట్టేందు కార్యాచారణ అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి



**మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** జిల్లాలో ఆహార విషపూరిత సంఘటనలు పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని వాటిని అరికట్టేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి శుక్రవారం అధికారులతో తన ఛాంబర్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం తెలంగాణ ప్రభుత్వ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ ల్యాబ్స్, ఫుడ్ (హెల్త్) అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు జరిగింది. ఈ సమావేశంలో భారత ఆహార భద్రత ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఎఐ) ప్రతిపాదించిన ఫుడ్ సేఫ్టీ ఎమర్జెన్సీ రెస్పాన్స్ (ఎఫ్ఎస్ఈఆర్) వ్యవస్థ అమలుపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమం ప్రజల ఆరోగ్యం, భద్రతను కాపాడేందుకు రాపిడ్ రెస్పాన్స్ టీమ్ (ఆర్ ఆర్ టి) ఏర్పాటు ద్వారా ఆహార విషపూరిత సంఘటనలను సమర్థవంతంగా నివారించడమే లక్ష్యంగా రూపొందించబడింది. రాపిడ్ రెస్పాన్స్ టీమ్ సభ్యులు డాక్టర్.విజయేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టీమ్ లీడర్, డాక్టర్ టి రఘునాథ స్వామి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డిఎమ్ హెచ్ఓ) సభ్యులు జగనాధం, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సభ్యులు డాక్టర్ సునీత, డీసీహెచ్ఎస్, జిల్లా ఆసుపత్రి సభ్యులు విజయ కుమారి, జిల్లా విద్యాధికారి (డీఈఓ) సభ్యులు రాజనీ కాంత్, గురుకుల్ పాఠశాలల జిల్లా కమిషనర్ (డీసీఓ)సభ్యులు వినోద్ కుమార్, సామాజిక సంక్షేమ గిరిజన సంక్షేమ విభాగం ప్రతినిధి సభ్యులు డాక్టర్ మల్లీశ్వరి, డిజిగ్నేటెడ్ ఆఫీసర్, ఫుడ్ సేఫ్టీ సభ్యులు గా ఉన్నారు. సంబంధిత అధికారుల మధ్య సమన్వయం అవసరమని, అదనపు కలెక్టర్ రాపిడ్ రెస్పాన్స్ టీమ్ సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేసి వ్యూహాలను రూపొందించి, ఆచరణలో పెట్టాలని కలెక్టర్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు అత్యవసర పరిస్థితులలో సమయోచిత సమర్థవంతమైన చర్యలను చేపట్టేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు.

# దీక్షా దివస్ కు తరలి వెళ్లిన నేతలు

### జెండా ఊపి ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** తెలంగాణ స్వరాష్ట్ర సాధన సమరంలో అపూర్వమైన ఘట్టం రాష్ట్ర సాధనలో మలుపు తిప్పిన దీక్షా దివస్ ఆమరణ నిరాహార దీక్ష పూర్తయి 15 సంవత్సరాలు నిండిన సందర్భంగా మేడ్చల్ జిల్లా గండి మైసమ్మ కుత్బుల్లాపూర్ బి ఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్షా దివస్ కార్యక్రమానికి జెండా ఊపి పార్టీ శ్రేణులతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి కార్పొరేటర్లు బన్నాల గీత, శాంతి, జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జన్ శేఖర్, నాయకులు కాసం మైపాల్ రెడ్డి, బద్రుద్దీన్, మహిళా నాయకురాలు మణెమ్మ,వివిధ డివిజన్ల అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అశ్రునయనాల మధ్య.. పోటు ప్రసాద్ అంతిమ యాత్ర



### కడపటి వీడ్కోలుకు కదిలొచ్చిన జనం



**ఖమ్మం, నవంబర్ 29 (నిఘా న్యూస్):** కడవరకు కమ్యూనిస్టుగా నిలిచి ఎందరికో స్ఫూర్తినిచ్చి కమ్యూనిస్టు ఉద్యమ భవిష్యత్తుపై ఆశలు రేపిన సమరసేనాని పోటు ప్రసాద్ కు ఘనంగా నివాళు లర్పించారు.ఆయనకు కడపటి వీడ్కోలు పలికేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి కమ్యూనిస్టు శ్రేణులు, వామపక్ష అభిమానులు,వివిధ రాజకీయ పక్షాల నేతలు కదిలొచ్చారు. అమర్ హై పోటు ప్రసాద్ నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రతి హృదయం బరువెక్కింది. పోటు ప్రసాద్ తమకున్న అనుబంధాన్ని లోలోపలే గుర్తు చేసుకుంటూ కళ్లు చెమరుస్తుంటే అరుణ పతాకం చేబూని అడుగులేశారు. బుధవారం మరణించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అంతిమ యాత్ర శుక్రవారం ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్ నుంచి ప్రారంభమైంది. ప్రజల సందర్శనార్థం పార్థివ దేహన్ని పార్టీ కార్యాలయానికి తరలించిన నేతలు సంతాప సభ అనంతరం ర్యాలీ ప్రారంభమైంది. పోటు ప్రసాద్ 64 సంవత్సరాల వయస్సుకు సంకేతంగా 64 అరుణపతాకాలను చేబూనిన యువ దళం ముందు నడవగా ఆ తర్వాత డప్పు దళం, పార్టీ నాయకత్వం, కుటుంబ సభ్యులు ర్యాలీగా కదిలారు.బైపాస్ రోడ్డు, ఆర్టివో కార్యాలయం, గట్టయ్య సెంటర్,ఇల్లందు క్రాస్ రోడ్డు,ఐటి హబ్ సెంటర్, మమత రోడ్డు మీదుగా ర్యాలీ మమత మెడికల్ కళాశాలకు చేరుకుంది.దారి పొడవునా జనం ప్రసాద్ కు నివాళులర్పించారు. సమకాలిన రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటి ఖమ్మంజిల్లా రాజకీయాలలోనూ ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ యవనిక పైన తనదైన ముద్రవేసిన పోటు ప్రసాద్ కు ఘనమైన వీడ్కోలు లభించింది. ఇటీవల కాలంలో ఏ రాజకీయ నేత మరణానికి జనం ఇంతగా స్పందించలేదంటే అతిశయోక్తి కాదు.విద్యార్థి ఉద్యమం నుంచి ఎర్రజెండాతో పెనవేసుకున్న ఆయన బంధం,త్యాగాలకు చిరునామాగా మారిన ఆయన కుటుంబం వెరసి ప్రసాద్ ను ఉద్యమ పదంలో ఒక వేగుచుక్కలా నిలిపింది. బరువెక్కిన హృదయాలు అమర్ హై నినాదాలతో ముందుకు సాగాయి. ప్రసాద్ కోరిక మేరకు కుటుంబ సభ్యులు ఆయన పార్థివ దేహన్ని మమత మెడికల్ కళాశాలకు అప్పగించారు.మమత వైద్య విద్యా సంస్థల కార్యదర్శి పువ్వాడ జయశ్రీ కుటుంబ సభ్యుల నుంచి అశ్రు నయనాల మధ్య స్వాధీనపర్చుకున్నారు. మమత సంస్థలకు అంకురార్పణ చేసిన వారిలో పోటు ప్రసాద్ ఒకరని పోటు ప్రసాద్, పువ్వాడ ఉదయ్ కుమార్ బంధాన్ని జయశ్రీ గుర్తు చేసుకున్నారు. ఉదయ్, ప్రసాద్ అనుబంధాలకు గుర్తుగా ఉదయ్ చిత్ర పటం సాక్షిగా ప్రసాద్ పార్థివ దేహన్ని వైద్య విద్యార్థుల పరీక్షల కొరకు అప్పగించారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు,జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు,సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, పోటు ప్రసాద్ కు అత్యంత ఆప్తులుగా ఉన్న దండి సురేష్, మహ్మద్ మౌలానా,బి.అయోధ్య, జమ్ముల జితేందర్ రెడ్డి, ఎస్ కె జానిమియా, గోవిందరావు, పలువురు యువ నేతలు ఆయన పార్థివ దేహాన్ని మోశారు. ఈ అంతిమ యాత్రలో కుటుంబ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ర్యాలీ అగ్రభాగాన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేష్,ప్రజా సంఘాల బాధ్యులు, వివిధ జిల్లాల సిపిఐ కార్యదర్శులు,కుమారుడు సాత్విక్,తల్లి సక్కుబాయి, సతీమణి నిర్మల,సోదరి, సోదరులు పాల్గొన్నారు.

## రాజకీయం కోసం చంద్రగిరి ప్రజలను వాడుకోవద్దు

### చెవిరెడ్డికి హితవు పలికిన ఎమ్మెల్యే పులివర్తి నాని



**తిరుపతి, నవంబర్ 29 (నిఘా న్యూస్):** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆయన రాజకీయ స్వార్ధ ప్రయోజనాల కోసం చంద్రగిరి ఓటర్లను వాడుకోవడం మంచిది కాదని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని హితవు పలికారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం మీడియా ముందు టిడిపి నాయకులతో కలిసి నాని మాట్లాడుతూ ఎలమంద గ్రామంలో జరిగిన మైనర్ బాలికకు సంబంధించిన ఫోక్సొకేసు సంఘటనను చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సోషల్ మీడియాలో ఆయన రాజకీయ ప్రయోజనాల కోసం ప్రచారం చేసుకోవడాన్ని తప్పుపడుతూ ప్రశ్నించారు.న్యాయ శాస్త్రాన్ని చదివిన అడ్వకేట్ చెవిరెడ్డి ఓ మైనర్ బాలిక కుటుంబ విషయాలను బహిర్గతం చేయడం ఎంతవరకు సభభన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలన నుంచి చెవిరెడ్డి గ్లోబల్ ప్రచారం చేసుకోవడం చెవిరెడ్డికి పరిపాటిగా మారిందన్నారు. 2012లో వచ్చిన ఫోక్సో చట్టంలోని ఆంతర్యాలు తెలిసి చెవిరెడ్డి వ్యవహరించిన తీరును ఎండగట్టారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక



**మహేశ్వరం, నవంబర్ 29 (నిఘా న్యూస్):** మహాజన నేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మహేశ్వరం మండల ఇంచార్జ్ లు బక్కని రవి మాదిగ, బుర్ర రవి మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంట నోళ్ళ నరసింహ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగాల్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్లా ప్రసాద్ మాదిగ హాజరైనారు. ఈ సందర్భంగా మహేశ్వరం నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ నిర్వహించడం జరిగింది. నూతన కమిటీ ఎన్నిక ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండలం నూతన కమిటీ అధ్యక్షులుగా ఎర్ర గణేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా అదిరాల స్వామి మాదిగ, ఉపాధ్యక్షులుగా మచంపల్లి మల్లేష్ మాదిగ, కార్యదర్శిగా కొంగారి భిక్షపతి మాదిగలను నియమించడం జరిగింది. మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్ పి) మహేశ్వరం నూతన కమిటీ అధ్యక్షులుగా ఎర్ర కృష్ణ మాదిగ, ఉపాధ్యక్షులుగా నదికూడ అర్జున్ మాదిగను నియమించారు. ఈ కార్యక్రమంలో తొంట జంగయ్య మాదిగ, ఎర్ర నవీన్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, తొంట రవి మాదిగ, అర్జున్ మాదిగ, జగన్ మాదిగ మాదిగా ఎంప్లాయిస్ ఫెడరేషన్, శంకరయ్య మాదిగ, రాకేష్ మాదిగ, పోట్టగల బాలరాజ్ మాదిగ, ఏర్ర రాజు, ఎర్ర సంజీవ, ఎర్ర శేఖర్, సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి గణిత పోటీలకు ఎంపికైన నాసియా



**దమ్మపేట, నవంబర్ 29 (నిఘా న్యూస్):** దమ్మపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని పలు పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీ పరీక్షలో దమ్మపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని 30మార్కులకు గాను 27 మార్కులు సాధించిన పదవ తరగతి విద్యార్థిని ఎస్కే.నాసియా మొదట బహుమతి సాధించింది. రెండో బహుమతిని పి.ధనలక్ష్మి గెలుచుకుంది. తెలుగు మీడియం నందు నిర్వహించిన పోటీలలో అదే పాఠశాల చెందిన బి.యశ్వంత్ ప్రథమ స్థానంలో నిలిచి బహుమతి గెలుచుకున్నారు, ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.ఈ సందర్భంగా జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి,విద్యార్థినిలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.ఉషారాణి, ఎంఈఓ కీసరి. లక్ష్మి,పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## టాస్క్ ఫోర్సు డీఎస్పీగా ఎండీ షరీఫ్



**తిరుపతి, నవంబర్ 29 (నిఘా న్యూస్):** ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు (ఆర్ఎఎస్టీఎఫ్) డీఎస్పీగా ఎండీ షరీఫ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆయన టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడును కలుసుకున్నారు. తరువాత టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ తో సమావేశమయ్యారు. శ్రీనివాస రెడ్డి ఇది వరకు కడప టౌన్ డీఎస్పీగా పని చేశారు. బాధ్యతలు చేపట్టిన ఆయన ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



కాకినాడ పర్యటన నిమిత్తం మధుర పూడి విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ని కలిసి స్వాగతం పలికిన రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. – కోరుకొండ, నవంబర్ 29 (నిఘా న్యూస్):

## విషవాయువుల విడుదల చేస్తున్న పరిశ్రమలు

**ఊపిరి పీల్చుకోలేక రోగాల పాలవుతున్న ప్రజలు**

**మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు**



**మల్లాపూర్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** మల్లాపూర్, నాచారం పరిసర ప్రాంతాల్లో ఉన్న పారిశ్రామిక వాడలోని పలు కంపెనీలు అర్ధరాత్రి సమయాల్లో విషవాయువులను విడుదల చేస్తున్నాయని మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విషవాయువులు విడుదల చేస్తున్న పరిశ్రమలపై కాలుష్య నియంత్రణ మండల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విషవాయులు విడుదల చేయడంతో శ్వాసకోశ సంబంధిత వ్యాధులు ప్రబలు తున్నాయని, వాసన పీల్చలేక పోతున్నామని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రోజురోజుకీ కంపెనీల తీరు కారణంగా ఇబ్బందులు తప్పడం లేదని, ఆసుపత్రుల పాలై ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడిందని కేశవరం ఆంజనేయులు పేర్కొన్నారు. ఏదైనా సంఘటన జరిగితే తప్ప కాలుష్య నియంత్రణ మండలి అధికారులు స్పందించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాచారం, మల్లాపూర్ పారిశ్రామిక వాడల ప్రాంతాల్లో అర్ధరాత్రి వేళ విష వాయువులు విడుదల చేస్తున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాలుష్య కారకమైన పరిశ్రమలపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

## నేడు సిరిసిల్లలో రైతు పండుగ



**రైతు సోదరులు అందరూ తరలి రావాలి**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**హైదరాబాద్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** రైతు పండుగ వేడుకలు 30 వ తేదీన(శనివారం) జిల్లా లో రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. రైతు పండుగ వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా నుండి రైతులను ఉద్దేశించి శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని 13 రైతు వేదికలలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లాలోని రైతు సోదరులందరూ తమ గ్రామాలకి సమీపంలో ఉన్న సోదరులందరూ పెద్ద సంఖ్యలో రైతు వేదికలకు తరలివచ్చి, సీఎం ప్రసంగాన్ని వీక్షించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కోనరావుపేట మండలం నిజామాబాద్, తంగళ్లపల్లి మండలం తాడూరు, గంభీరావుపేట మండలం నర్మాల, రుద్రంగి, ముస్తాబాద్ మండలం బద్దనకల్, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్, వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట, చందుర్తి, బోయినపల్లి మండలం కొదురుపాక, వేములవాడ అర్బన్ మండలం మారుపాక, వీర్నపల్లి, ఇల్లంతకుంట రైతు వేదికల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నామని, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## అద్వైతామృత వర్షిణి భగవద్గీత

- **అంశంపై ట్రూత్ స్పిరిట్యువల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వారం రోజుల సదస్సు**
- **నేటి నుండి డిసెంబర్ ఆరవ తేదీ వరకు నిర్వహణ**



**బిక్కవోలు, నవంబర్ 29 (నిఘా న్యూస్):** తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్లో 'ట్రూత్ వివేకామృతం' ఆధ్యాత్మిక విజయోత్సవ వేడుకలను ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలభద్రపురంలోని స్థానిక ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్లో నవంబరు 30 నుండి డిసెంబరు 6 వ తేదీ వరకు అద్వైతామృత వర్షిణి– భగవద్గీత" అన్న అంశంపై "ట్రూత్ స్పిరిట్యువల్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు, ఆత్మజ్ఞాన ప్రబోధకులు వివేకానంద ప్రవచనం ఉంటుందని ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ వివిధ కార్యక్రమాలు ఉంటాయని మానవుడిని మాధవుడిగా మలచ గలిగే దివ్య గ్రంథం భగవద్గీత అని, భగవద్గీత అంతరార్థాన్ని సరైన రీతిలో అర్థం చేసుకుంటే మానవాళి సమస్యలు పరిష్కరించ బడతాయని అన్నారు. ఈ వేడుకలకు దేశ విదేశాల నుంచి సాధకులు హాజరవుతారని నిర్వాహకులు ప్రకటించారు.

### సర్వే నెంబర్ 62/1లో..

# గంజాయి బ్యాచ్ కబ్జాలు

- **పట్టాదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్న మాఫియా**
- **బాధితులను దిక్కున్న చోట చెప్పుకోమని బెదిరింపులు**
- **పిఎంసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత నాయక్**

**మేడిపల్లి, నవంబర్ 29 (నిఘా న్యూస్):** మేడిపల్లి మండలంలోని మేడిపల్లి సర్వే నెంబర్ 62/1 లో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2023లో లబ్ధిదారులను గుర్తించి ఇంటి స్థలాల పట్టాలను మంత్రి, జిల్లాకలెక్టర్, మేయర్ డిప్యూటీ మేయర్ కార్పొరేటర్ సమక్షంలో అంద జేయడం జరిగింది. ఆ తర్వాత మొదలైంది. అసలు ఘట్టం నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల పట్టాలను బండారి యాదగిరి, అతని అనుచరులు లబ్ధిదారులను మభ్యపెట్టి భయపెట్టి నల్ల కనక్షన్ లు ఇప్పిస్తామనే నెపంతో ఇండ్ల పట్టాలను తీసుకొని ఇప్పటివరకు వారి ఇండ్ల పట్టాలను ఇవ్వకుండా భయభ్రాంతులకు గురి చేస్తూ దిక్కున్న చోట చెప్పుకోమంటూ బెదిరిస్తున్నారని బాధితులు తెలిపారు. ఇంతే కాకుండా దిగ్భ్రాంతి కలిగే అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బాధితులను కదిలిస్తే వారి రోదన అరణ్య రోదనే, వారి ఆవేదనను ఎవరితో చెప్పుకోవాలో తెలియక ఆవేదన చెందు తున్నారు. కబ్జాదారులు కొంతమందికి ఇంటి పట్టాలు ఉన్నాగాని భయపెట్టి ఇంట్లో సామాన్లను బయట పడేసి కాలనీ నుండి వెళ్ళగొట్టారు. అలాగే మొండిగా ధైర్యంగా ఉన్న కొంతమందిని రాత్రిపూట గుండాలతో, గంజాయి బ్యాచ్ తో, తాగుబోతులతో మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు. బండారి యాదగిరి లబ్ధిదారుల పట్టాలను అతని దగ్గర పెట్టుకుని పట్టాదారులను భయపెడుతూ వారి ఇండ్ల స్థలాలను అనుచరులతో కలిసి అమ్ముతున్నాడు. కొంతమంది రాజకీయ నాయకుల అండతో బాపూజీ నగర్‌లో అనేక అక్రమాలకు పాల్పడుతున్నాడు. బాపూజీ నగర్‌లో గత ప్రభుత్వం 2023లో అందరితో పాటు కొంతమంది నిరుపేద బంజారాలైన, గుగులోతు వసంత, మూడవత్ పద్మ, ఇస్లావత్ సౌందర్య, కేతావత్ పాతి భాయి, అంగోత్ బద్రి లకు కూడా పట్టాలను అందజేయడం జరిగింది. అమాయక బంజార గిరిజనులను భయపెట్టి, మాయ మాటలు చెప్పి ఇంటి పట్టాలను గుంజుకోవడంతో అసలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. లబ్ధిదారులు మాట్లాడుతూ మొత్తము 90 పట్టాలలో దాదాపు 80మంది పట్టాలను భయపెట్టి తీసుకొని వారి స్థలాలను ఆక్రమించుకొని అమ్ముతున్నాడన్నారు. బాపూజీ నగర్‌లో బండారి యాదగిరి ఫామ్ హౌస్ కట్టుకొని ప్రభుత్వ ఇంటి స్థలాలను ఆక్రమించుకొని కొంతమంది రాజకీయ నాయకుల ప్రోద్బలంతో చెలరేగుతూ సెటిల్మెంట్ చేస్తూ అసలు లబ్ధిదారులు లేకుండా చేస్తున్నాడన్నారు. లబ్ధిదారులను సామ, వేద, దండోపాయలను ఉపయోగించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. స్థానిక రాజకీయ నాయకుడి దృష్టికి తీసుకువెళ్లిన ఎటువంటి స్పందన లేదన్నారు. బంజారా గిరిజన కార్పొరేటర్ కూడా మీ పట్టాలు చెల్లవని, మీరు ఇచ్చిన పట్టాలు ఎప్పుడో చించేశామని అన్నారని తెలిపారు. మీ ఇంటి స్థలాల పట్టాలు నేనే కార్పొరేటర్ గా ఉండి ఇప్పి%శీ%చాను కాబట్టి సర్వ అధికారాలు నాకే ఉంటాయని, నేను చెప్పినట్టు వినాలని లేకపోతే దిక్కు ఉన్నచోట చెప్పుకోమని కార్పొరేటర్ పలుమార్లు మమ్మల్ని హెచ్చరించడం జరిగిందన్నారు. దాంతో ప్రాణం భయంతో బతుకుతున్నామన్నారు. ఏ క్షణం ఏం జరుగుతుందో తెలవక, ఎవరు దాడి చేస్తారో, ఇంటి సామాన్లు ఎప్పుడు బయట పడేస్తారో అని బంజారా మహిళలందరూ కలిసి సామాజిక కార్యకర్త, రెండో వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, పిఎంసి మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీలత నాయక్ ను ఆశ్రయించారు. దాంతో ఆమె తన బృందంతో కలిసి శుక్రవారం బాపూజీ నగర్ లోని ఇండ్ల పట్టాల బాధితుల దగ్గరికి వెళ్లి వాస్తవాలు తెలుసుకున్నారు. బంజారా మహిళలు కన్నీరు మున్నీరుతో తమ సమస్యలను తెలుపుకుంటూ ప్రభుత్వం ఇచ్చిన తమ ఇండ్ల పట్టాలను గుంజుకొని బండారి యాదగిరి భయపెట్టిస్తున్న వైనాన్ని ఏడ్చుకుంటూ తెలియజేశారు. దాంతో శ్రీలత నాయక్ వారి సమస్యలను తెలుసుకొని ఎట్టి పరిస్థితిలోనూ కబ్జాలకు తావివ్వకుండా గత ప్రభుత్వం పట్టాలు ఎవరికిచ్చిందో ఆ ఇంటి స్థలం వారికి చెందుతుందని భయపడవద్దని కబ్జాదారుల కుట్రలు ఇక చెల్లవని అన్నారు. రాత్రిపూట మహిళలపై, గిరిజనులపై, నిరుపేదలపై తాగి వచ్చి ఎవరైనా దౌర్జన్యం చేయడానికి వస్తే తనకు తెలియజేయమని, ఎల్లవేళలా మీకు నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలను, కబ్జాలను, ప్రోత్సహించదని ఈ విషయాలను జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి, జిల్లా కలెక్టర్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి, పిఎంసి కార్పొరేషన్ లోని కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లి బలవంతంగా పట్టాలు గుంజు కున్న కబ్జాదారులకు శిక్ష పడేలా చేస్తానని అంతవరకు నా పోరాటం ఆగదని బాధితులకు భరోసా ఇచ్చారు. బండారి యాదగిరి వెనుక ఉన్న రాజకీయ నాయకులు, ముఠా నాయకుల పేర్లు కూడా బయట పెడతామని ఈ సందర్భంగా వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు ధరావత్ భాషా నాయక్, గూగులత్ శ్రీను నాయక్, బికోజి నాయక్, భిక్షు నాయక్, లకావత్ రవి నాయక్, సురేష్ నాయక్, నిర్మల భాయి, స్వరూప భాయి తదితరులు పాల్గొన్నారు.



## ధర్మ యుద్ధానికి మాదిగలు సిద్ధం కావాలి

**ఉద్యోగాల భర్తీలో మాదిగలకు ద్రోహం**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్**



**రామడుగు, నవంబర్ 29 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం పై మాదిగలు ధర్మ యుద్ధానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ పిలుపునిచ్చారు. రామడుగు మండల కేంద్రంలోని వైశ్య భవన్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కొత్తూరు రాజయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ విభాగాల మండల స్థాయి సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాలను భర్తీ చేస్తూ ద్రోహం చేస్తున్నాడని అన్నారు. కమిటీలు కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై మాదిగలు ధర్మయుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గత 30 ఏళ్లుగా పోరాటాలు త్యాగాలు చేసి భారత్ సుప్రీంకోర్టు తీర్పు ద్వారా సాధించుకున్న విజయాన్ని జాతికి అందకుండా కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేశాడని, మాదిగలకు ఉద్యోగాలు దక్కనియకుండా కుట్ర చేస్తున్నారని ఈ కుట్రను తిప్పికొట్టేందుకు సిద్ధం కావాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసేంతవరకు ఉద్యోగ నియామకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని లేనియెడల డిసెంబర్ చివరి వారంలో లక్షలాది మందితో మహా ప్రదర్శన చేపట్టి హైదరాబాదును దిగ్బందిస్తామని హెచ్చరించారు. డిసెంబర్ 6న రామడుగులో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు జట్టుపల్లి అనిల్ మాదిగ, గజ్జల నాగరాజు మాదిగ, రేణిగుంట్ల అశోక్ మాదిగ, రాళ్ల నరేష్ మాదిగ, నమిలికొండ ప్రభాకర్ మాదిగ, దాసరి రవిశాస్త్రి మాదిగ, సిపెల్లి మధు మాదిగ, చినుముల లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారమే మాలల అంతిమ లక్ష్యం


**తెలంగాణ మాల మహానాడు**

**రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్**



**ఉప్పల్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ, వాటిపై పునః సమీక్ష జరుపాలని నిరసిస్తూ తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న సంగతి విదితమే. శుక్రవారం పాదయాత్ర ఉప్పల్ చేరుకుని ముగిసింది. ఈ సందర్భంగా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భాన్ని పురస్కరించుకుని పిల్లి సుధాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ మనువాదులు ఆడుతున్న నాటకంలో మాదిగలు పావులుగా మారారని దుయ్యబట్టారు. ఎస్సీ వర్గీకరణ మాదిగల విజయం కాదని మనువాదుల కుట్రగా అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రంలో మాలలు అతి పెద్ద రెండో సామాజిక వర్గమని తెలిపారు. అసత్య ఆరోపణలతో మాలల అస్తిత్వాన్ని దెబ్బతీయలేరని హెచ్చరించారు. డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో హక్కుల సాధనకై సామాజిక ఉద్యమాలు నిర్మిస్తామని చెప్పారు. మాలలు ఆత్మగౌరవానికి ప్రతీక అని వివరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, రాష్ట్ర నాయకులు చిప్పల నర్సింగ్ రావు, చంద్రశేఖర్, నీరుడు అంజన్ కుమార్, ఉప్పల్ మాల సంఘాల ప్రతినిధులు మాస శేఖర్, బింగి శ్రీనివాస్, తుమ్మల సందీప్ భూషన్, కోంద్ర లింగస్వామి, పురుషోత్తం, రామచంద్రం, శ్రీనివాస్, నీరుడు రాంబాబు, నవీన్, ఈశ్వర్, సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్‌లో పాల్గొన్న టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు



**హైదరాబాద్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్‌లోని చింతల్ మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇంచార్జ్ స్వామి గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు అధ్యక్షతన నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు చామకుర మల్లారెడ్డి, కేపీ వివేకానంద్ మాధవరం కృష్ణారావు బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి ,మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, నందికంటి శ్రీధర్, జహంగీర్ పాషా, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి లు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 29రోజు అంటేనే తెలంగాణ చరిత్రను మలుపుతిప్పిన రోజని, తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ తెగించిన రోజు నేడు అని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి,స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భం, ఇన్నేళ్ళు గడిచినా ఆ నాటి పరిస్థితులు ఇంకా నా ముందు కదలాడుతూనే ఉన్నాయి. కేసీఆర్ చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే రాష్ట్రం సాధ్యమైందని వెల్లడించారు. కోట్లాది మంది ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు కేసీఆర్ తన ప్రాణాలను సైతం పణంగా పెట్టేందుకు సిద్ధమైన రోజు, ఉద్యమ నేత కేసీఆర్ పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ యావత్ ప్రజానీకాన్ని జాగృతం చేస్తూ శుక్రవారం నిర్వహించిన 'దీక్షా దివస్' లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## నేటి రైతు పండుగను విజయవంతం చేయాలి

**మేడ్చల్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ**



**మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఒక సంవత్సర పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రైతు పండుగని జరపడానికి ప్రభుత్వం నిర్ణయించిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ తెలిపారు. ఈ సంవత్సర కాలంలో ప్రజా ప్రభుత్వం రైతులకు 50 వేల కోట్లకు పైగా రైతు రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యం కొనుగోలు, సన్న వడ్లకు బోనస్, రైతు బీమా తదితర పథకాల ద్వారా అందించడం జరిగిందని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన రైతుపండుగ కార్యక్రమంలో బాగంగా శనివారం అమిస్తాపూర్, మహబూబ్ నగర్ నందు జరిగే రైతు బహిరంగ సభను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. సాయంత్రం నాలుగు గంటలకు జరిగే ఈ బహిరంగ సభకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి భారీ స్థాయిలో రైతులు పాల్గొనవలసిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. దీనిపై ముదు చింతలపల్లి, అలియాబాద్, కీసర రైతు వేదికల వద్ద, మేడ్చల్ మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద, ఎదులాబాద్ నుంచి ఆర్టీసీ బస్సులు బయలుదేరుతాయని చెప్పారు. రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సభను ముదు చింతలపల్లి, అలియాబాద్ (షామీర్పేట), కీసర, ప్రతాప్సింగారం, (ఘట్కేసర్), రాయలా పూర్ మేడ్చల్ రైతు వేదికల వీడియో కాన్ఫరెన్స్ సెట్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం జరిగుతదని తెలిపారు.

# క్రమశిక్షణకు మారుపేరు గణితం : ఎంఈఓ

**క్రమ పద్ధతిలో పోతేనే**

**లెక్కలకు ఆన్సర్ దొరుకుతుంది**

**నిజాంపేట్, నవంబర్ 29 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండల కేంద్రం లోని ఈ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిజాంపేట యందు తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యం మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించనైనది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిజాంపేట గణిత ఉపాధ్యాయులు శ్రీవిద్య విజయ్ కుమార్, మేరీ హెలినా, గోవిందు నాయక్, నవనీత, రవికుమార్ లతో కలిసి నిజాంపేట హెడ్మాస్టర్ శ్రీనివాసరావు ,ఎంఈఓ రాములు ప్రశ్నా పత్రాలను విడుదల చేసి పరీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో రాములు శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లల్లో దాని ఉన్న సృజనాత్మకత ను వెలికతీసేందుకు గణితంలో క్విజ్ నిర్వహించడం ,గణిత సూత్రాలను రంగోలి రూపంలో వేయించడం, చిత్రలేఖనం చేయించడం, శాస్త్రవేత్తల గురించి వక్తృత పోటీలు నిర్వహించడం వంటివి చేయడం వల్ల గణిత అంశాల పట్ల భయాన్ని పోగొట్టి ఇష్టాన్ని పెంచి విద్యార్థులు సకల శాస్త్రాలలో రాజు లాంటి శాస్త్రం గణిత శాస్త్రం దానిని అభ్యసించడం వల్ల జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకుంటారని, జీవితంలో కచ్చితంగా, వేగత్వం తులనాత్మకత అలబడుతుందని, క్రమశిక్షణ అలబడుతుందని మ్యాథమెటిక్స్ ని సరైన మార్గంలో క్రమ పద్ధతిలో చేస్తేనే ఆన్సర్ వస్తుంది. జీవితంలో అదే విధానాన్ని అవలంభించినప్పుడే విజయం సాధ్యమవుతుంది అనే విధానాన్ని విద్యార్థులకు బోధపడే విధంగా మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లు శ్రీనివాస రామానుజన్ భారతీయ గణిత శాస్త్రవేత్త జయంతిని పురస్కరించుకొని మ్యాథ్స్ ఒలంపియాడ్ నిర్వహణ చేయడం జరుగుతుందని కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ దేవి సింగ్ గురూజీ, మారుతి, హరి, విజయ్ కుమార్ కాశీనాథ్ భారతి విజయలక్ష్మి సురేఖ సుశీల విజయలక్ష్మి లక్ష్మణ్, సత్యనారాయణ, స్వతంత్రం రాజు తదితరులు పాల్గొన్నారు. పరీక్ష అనంతరం అక్కడే జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు తెలుగు మీడియం నుంచి ముగ్గురు ఇంగ్లీష్ మీడియం నుంచి ముగ్గురు రెసిడెన్షియల్ పాఠశాల నుంచి ముగ్గురు 9 మంది ఎంపికైనట్టుగా తెలంగాణ గణిత పోరం మండల అధ్యక్షులు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఆర్థిక కార్యదర్శి గోవింద నాయక్, మహిళా కార్యదర్శి శ్రీవిద్య, హెలెన్ ,నవనీత ను తెలిపారు. జిల్లా స్థాయిలో డిసెంబర్ 11వ తారీఖున జరగబోయే మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ కు జడ్పిహెచ్ఎస్ నిజాంపేట విద్యార్థిని వసంత, భానుప్రియ, జడ్పీహెచ్ఎస్ నాగధర్ విద్యార్థి భరత్ కుమార్, అరుణ్, జడ్పీహెచ్ఎస్ ర్యాలమడుగు విద్యార్థిని జయలక్ష్మి, మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినిలు వైష్ణవి, భవాని, అశ్విని హాజరవుతారని తెలంగాణ గణిత పోరం సంగారెడ్డి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు ,ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్ తెలిపారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com